ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక: 25 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | ఆదివారం 20 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

### ప్రైవేట్ బస్సులో అగ్నికీలలు



2 లో

## హెచ్1బి వీసాపై
# ట్రంప్ కొత్త ఆంక్షలు

**లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ మళ్లీ షాక్**




## ఢిల్లీ సదస్సుకు 17
# దేశాల న్యాయమూర్తులు

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం నాడు అంశంపై అంతర్జాతీయ సదస్సును ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న సదస్సును నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్( నిర్వహిస్తోంది. ఇది పర్యావరణ నిపుణులు, సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు, అలాగే జిల్లా కోర్టు న్యాయమూర్తులను ఒకచోట చేర్చుతుంది. వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ప్రభుత్వ ఉన్నతాధికారులుకూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర న్యాయ అకాడమీలు, రాష్ట్ర న్యాయ సేవా సంస్థలు, రాష్ట్ర నిపుణుల అంచనా కమిటీలు, రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థలు, రాష్ట్ర చిత్తడి నేలల సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారు. ఈ సదస్సుకు 17 దేశాల నుండి ప్రముఖ న్యాయమూర్తులను, న్యాయ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సదస్సు న్యాయపరమైన విధానాలు, శాస్త్రీయ పరిజ్ఞానం, పర్యావరణ పరిపాలన పద్ధతులు, సంస్థాగత అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఈ కీలక సదస్సులో విధాన రూపకల్పన, అమలు, ఆచరణలో ఉన్న లోపాలు వంటి కీలకమైన పర్యావరణ, వాతావరణ సవాళ్లపై చర్చిస్తారు. పర్యావరణ పరిపాలన, సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలను కూడా ఈ సదస్సు అన్వేషిస్తుంది.



# డిస్‌ప్లే ఒకటి.. బిల్లు మరొకటి!



**నేరేడుచర్ల రిలయన్స్ మార్ట్‌లో 'స్మార్ట్' దోపిడీ?**
**షెల్ఫ్‌లో కనిపించే ధరకు, బిల్లులో వేసిన రేటుకు తేడా**
**కోల్గేట్‌పై రూ. 11.75, సర్ఫ్ ఎక్సెల్‌పై రూ. 7.50 అదనపు వసూలు**
**గమనించకపోతే జేబుకు చిల్లే..**
**తనిఖీలు చేపట్టాలని వినియోగదారుల డిమాండ్**

నేరేడుచర్ల, : ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో సామాన్యులను ఆకర్షిస్తున్న బడా సూపర్ మార్కెట్లలోవినియోగదారుల జేబులకు 'స్మార్ట్'గా చిల్లు పడుతోంది. వస్తువుల ర్యాక్‌ల వద్ద తక్కువ ధరల ట్యాగ్‌లు ప్రదర్శించి, తీరా బిల్లింగ్ కౌంటర్ వద్దకు వెళ్లేసరికి అధిక ధరలు వేసి మోసగిస్తున్న వైనం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని రిలయన్స్ మార్ట్‌లో వెలుగుచూసింది.వెలుగుచూసిన బిల్లింగ్ గోల్‌మాల్‌బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... నేరేడుచర్ల రిలయన్స్ మార్ట్‌కునిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు వెళ్లిన వినియోగదారులకు చేదు అనుభవం వివరాలు2లో..

## రేవంత్ రెడ్డి పాలనపై కిషన్ రెడ్డి ఫైర్

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఎంపీ టికెట్ ఎలా ఇస్తారు?**
**రేవంత్ రెడ్డివి ఆరోపణలే.. చర్యలు శూన్యం**



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ కు చెప్పపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అధికార దాహంతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ఫిరాయింపులకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. ఓపెన్ ల్యాండ్ ఉంటే ఎలా దోచుకోవాలనే 2 పార్టీలు ఆలోచిస్తున్నాయని ఆరోపిం చారు. రూ. లక్ష కోట్లు ఇచ్చి మా ఆస్తు లు తీసుకోండని ఒకరు అంటున్నార ్ప్రపంచ పటాలు పరిశీలించండఅపార్ట్ మెంట్ కట్టాలంటే లంచం ఇవ్వకపోతే పనులు అవ్వడం లేదని సూచించారు. కేసీఆర్ కుటుంబానికి ఎన్ని ఫామ్ హౌస్ లు ఉన్నాయని ఇప్పుడు అడుగుతున్నారు. రేవంత్ రెడ్డి 3 ఏళ్ల తర్వాత ఎందుకు అడుగుతున్నారు? కేసీఆర్ ఫామ్ హౌస్(పై సమాచారం కోసం 3 ఏళ్లు పట్టిందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అనేక ఆరోపణలు చేశారు.. చర్యలు మాత్రం శూన్యమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఏ విధంగా ఎంపీ టికెట్ ఇస్తారు? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి అ నైతిక పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.

### జన్వాడ ఫాంహౌస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత



2 లో

## ఐపీఎల్-2027 మినీ ఆక్షన్‌కు డిసెంబర్ డేట్

**ఈ-రీడర్‌లను అన్వేషించండి కొత్త చట్టాలను పరిశీలించండి**

ముంబై: ఐపీఎల 2027 సీజన్‌కు సంబంధించిన మినీ వేలంలడిసెంబర్ రెండో వారంలో జరిగే అవకాశం ఉంది. డిసెంబర్ 7 నుంచి 13 మధ్య వేలం నిర్వహించే అవకాశాలను బీసీసీఐ పరిశీలిస్తున్నట్లు సమాచారంగత మూడు సీజన్లుగా విదేశాల్లో నిర్వహించిన ఐపీఎల్ వేలం.. ఈసారి భారత్‌లోనే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే వేలం వేదికపై వివరాలు2లో..



# పేదల సొంతింటికి భరోసా..



2 లో

**28,445 కుటుంబాలకు పట్టాలు**
**దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేదల**
**సొంతింటి కలకు లభించిన చట్టబద్ధ హక్కు**
**పట్టాల పంపిణీతో లక్షాధికారులు**
**అవుతామంటూ లబ్ధిదారుల ఆనందోత్సాహాలు**
**పేదలకు పట్టాభిషేకం..**
**28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు**

## మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి అమిత్ షా గైర్హాజరు

హుబ్బళ్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్వస్థతకు గురయ్యారు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ (శనివారం) ఆయన కర్ణాటకలోని హుబ్బళ్లిలో రూ.700 కోట్లతో నిర్మించిన కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసావిరమఠ్ మెడికల్ కళాశాల నూతన భవనంతోపాటు, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను వివరాలు2లో..



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం 20 సెప్టెంబర్, 2026

www.trinetnews.com

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

నరసన్నపేట: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట సమీపంలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన ప్రయాణికులు బస్సు నుంచి కిందకు దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. విజయవాడ నుంచి పలాస వెళ్తున్న ఈ బస్సు జమ్మూ జంక్షన్ వద్దకు చేరగానే పెద్ద శబ్దంతో టైర్ పేలింది. అనంతరం మంటలు చెలరేగి .. బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది

## హెచ్1బి వీసాపై ట్రంప్ కొత్త ఆంక్షలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కొన్ని రకాల కొత్త ఎ-1దీ వీసా దరఖాస్తులకు సంబంధించిన 1,00,000 డాలర్ల రుసుము నిబంధనను 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వుపై సంతకం చేశారు. దీంతో ఈ నిబంధనలు మరింత కఠినం అయ్యాయి. శుక్రవారం జారీ చేసిన అధ్యక్ష ప్రకటనలో 1,00,000 అమెరికన్ డాలర్ల రుసుమును విధించే నిర్ణయం కారణంగా పెద్ద ఐటీ అవుట్‌సోర్సింగ్ సంస్థల నుంచి వచ్చే ఎ-1దీ రిజిస్ట్రేషన్లలో 92 శాతం తగ్గుదల నమోదైందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఫీజును ఏడాది కాలం పొడిగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై ట్రంప్ సంతకం చేసినట్లు వైట్ హౌస్ తెలిపింది. ట్రంప్ నిర్ణయంతో భారతీయ వృత్తి నిపుణుల పై ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు వెల్లడించారు"2025 నాటి ప్రకటనను పొడిగించడం వల్ల అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతా ప్రయోజనాలకు రక్షణ లభిస్తుంది, అలాగే అమెరికన్ కార్మికులు, పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అంతేకాకుండా, ఈ కార్యక్రమం అసలు ఉద్దేశానికి అనుగుణంగా, అత్యంత నైపుణ్యం కలిగిన, అత్యవసరమైన విదేశీ కార్మికులను మాత్రమే అవసరమైనప్పుడు నియమించుకునేలా ఇది నిర్ధారిస్తుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి అమిత్ షా గైర్హాజరు

మొదటి పేజి తరువాయి

ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో, శుక్రవారం రాత్రే ఆయన హుబ్బళ్లిలోని హోటల్‌కు చేరుకున్నారు.అక్కడ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహా మేరకు కార్యక్రమానికి హాజరుకాకుండా హోటల్‌లోనే ఉండిపోయారు. అమిత్ షా గైర్హాజరైన నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేఎల్‌సీ సొసైటీ ఛైర్మన్, రాజ్యసభ మాజీ ఎంపీ ప్రభాకర్ కోరే మాట్లాడుతూ.. ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి అమిత్ షా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నారని వెల్లడించారు.

## ఐపీఎల్-2027 మినీ ఆక్షన్‌కు డిసెంబర్ డేట్

మొదటి పేజి తరువాయి

ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదుఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ తెలిపిన వివరాల ప్రకారం.. డిసెంబర్‌లో పెళ్లిళ్ల సీజన్ పీక్‌లో ఉండటంతో హోటళ్ల లభ్యతను బట్టి వేలం వేదికను ఖరారు చేయనున్నారు. వేదిక ఖరారైన తర్వాత వేలం తేదీపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### గరుడవాహన సేవ ఏర్పాట్లను
## పరిశీలించిన బీఆర్ నాయుడు



తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడవాహన సేవను పురస్కరించుకుని చేపట్టిన ఏర్పాట్లను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శనివారం పరిశీలించారు. కలిసి శ్రీవారి ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలను పరిశీలించి భక్తులతో నేరుగా మాట్లాడారు. భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాదం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని బీఆర్ నాయుడు సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఛైర్మన్ వెంట తితిదే అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో డా.ఎ.శరత్, సీవీఎస్వో కేవీ మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు ఉన్నారు. గ్యాలరీలను పరిశీలించిన ఈఎమాడవీధుల్లోని గ్యాలరీలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను అధికారులతో కలిసి తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాఖల వారీగా పటిష్టమైన సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# డిస్‌ప్లే ఒకటి.. బిల్లు మరొకటి!

మొదటి పేజి తరువాయి

ఎదురైంది. షెల్ఫ్‌లో చూసిన రేటుకు, చేతికి వచ్చిన బిల్లులోని రేటుకు స్పష్టమైన వ్యత్యాసం కనిపించిందివస్తువు పేరు -షెల్ఫ్‌లో చూపించిన రేటు,బిల్లులో వేసిన వేరే రేటు : వినియోగదారుడిపై పడ్డ అదనపు భారం

కోల్గేట్ టూత్ పేస్ట్ ?206.00 డిస్ప్లేలో బిల్లులో ?217.75 వచ్చింది. అదనంగా 11.75 రూపాయలు, అలాగే సర్ఫ్ ఎక్సెల్ వ్యాల్యూ ప్యాక్ డిస్ప్లే లో ?114.00 రూపాయలు ఉండగా, బిల్లులో ?121.50 రూపాయలు వచ్చింది. అంటే అదనంగా ?7.50 రూపాయలు.ఒక్కో వస్తువుపైనే సుమారు రూ. 7 నుంచి రూ. 12 వరకు అధికంగా బిల్లు చేస్తుండటాన్ని ఓ అప్రమత్తమైన వినియోగదారుడు గుర్తించి సిబ్బందిని ప్రశ్నించారు. అయితే సిస్టమ్ అప్‌డేట్ కాలేదనో, ఆఫర్ ముగిసిందనో సిబ్బంది దాటవేత ధోరణి ప్రదర్శించినట్లు బాధితుడు వాపోయాడు.రోజుకు వేలల్లో అక్రమ వసూళ్లు?చాలామంది కొనుగోలుదారులు సూపర్ మార్కెట్లలో వస్తువులన్నీ ట్రాలీలో వేసుకుని, చివర్లో ఒకేసారి మొత్తం బిల్లు చెల్లించి వెళ్లిపోతుంటారు.

ప్రతి ఐటమ్‌ను ప్రదర్శన రేటుతో సరిచూసుకునే తీరిక అందరికీ ఉండదు. దీన్నే ఆసరాగా చేసుకుని నిత్యం వందలాది మంది వినియోగదారుల నుంచి ఇలా అదనపు మొత్తాలను గుట్టుచప్పుడు కాకుండా దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక వినియోగదారుడిపై రెండు వస్తువులకే దాదాపు ?19 వరకు తేడా వస్తే, రోజూ జరిగే వ్యాపారంలో ఎన్ని వేల రూపాయల అక్రమ లాభం గడిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని మండిపడుతున్నారుఅధికారులు కఠిన చర్యలు తీసుకోవావినియోగదారుల రక్షణ చట్టం (జశీఅంబఎవతీ ూతీశీవషఱశీఅ •చాష్) ప్రకారం డిస్‌ప్లేలో చూపించిన రేటు కంటే ఒక్క పైసా ఎక్కువ వసూలు చేసినా అది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఇలాంటి మోసపూరిత వ్యాపార విధానాలపై లీగల్ మెట్రాలజీ (తూనికలు-కొలతల శాఖ), పౌరసరఫరాల అధికారులు వెంటనే స్పందించి నేరేడుచర్ల రిలయన్స్ మార్ట్‌పై తనిఖీలు నిర్వహించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని వినియోగదారుల హక్కులను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పేదల సొంతింటికి భరోసా..

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖలో 11 మండలాలకు చెందిన 28,445 కుటుంబాలకు ఇంటి హక్కు పట్టాలను సీఎం పంపిణీ చేశారు. మొత్తం రూ.8,874 కోట్ల విలువైన భూమికి సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందించారు. పేదల ఇళ్ల కోసం ప్రభుత్వం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించింది. దశాబ్దాలుగా ఇళ్లపై ఉన్న అనిశ్చితికి ఈ పట్టాలతో ముగింపు పలుకుతున్నామని చంద్రబాబు తెలిపారు. ఇకపై లబ్ధిదారులు తమ ఇళ్లపై పూర్తి హక్కులు కలిగి ఉంటారని చెప్పార'ఇక మీ ఇళ్లపై ఎలాంటి భయం లేదు'ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సొంతిల్లు ఉండాలనేది ప్రతి మనిషి కల అని అన్నారు. పేదలకు సొంత ఇళ్లు ఉండాలన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. 'మీరు ఉంటున్న ఇళ్లపై సర్వహక్కులు ఇక నుంచి మీవే. మీ ఇళ్లపై ఎలాంటి వివాదం లేదు.. భయం లేదు' అని చంద్రబాబు అన్నారు. పట్టాలు పొందిన తర్వాత అవసరమైతే ఇళ్లపై బ్యాంకు రుణాలు కూడా తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇళ్ల హక్కు పత్రాలు అందుకోవడం ద్వారా పేద కుటుంబాలకు ఆస్తిపై భద్రత



ఏర్పడుతుందని పేర్కొన్నారుఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. పోలవరం ఎడమ కాలువను పూర్తి చేసి అనకాపల్లికి నీటిని అందించడంతో పాటు విశాఖకు గోదావరి జలాలను తీసుకొస్తామని చెప్పారు. ఉత్తరాంధ్రలో గత రెండేళ్లలో 91 ప్రాజెక్టులు వచ్చాయని, ఈ ప్రాంతానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించామని చంద్రబాబు పేర్కొన్నారు. మొత్తంగా రూ.5.37 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

## దీదీ పార్టీ అభ్యర్థి నామినేషన్ హైడ్రామా.. గంటల్లోనే యూటర్న్

: పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికలు దగ్గరపడుతోన్న వేళ.. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గంలో నామినేషన్ల హైడ్రామా నడుస్తోంది. ఇప్పటికే నందిగ్రామ్ స్థానంలో దీదీ పార్టీకి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ శుక్రవారం ఉపఎన్నిక బరి నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే.. రేజినగర్ స్థానానికి పోటీ చేస్తోన్న మమత వర్గం అభ్యర్థి రబియుల్ ఆలం చౌదరి ల కూడా నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. అయితే, కొన్ని గంటలకే ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హంపార్టీ కార్యకర్తల తీరు సరిగా లేదని ఆరోపిస్తూ ఈ ఉదయం రబియుల్ పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయితే, తాను పోటీలోనే ఉంటున్నట్లు మధ్యాహ్నం ఆయన మరో ప్రకటన చేశారు. మమతా బెనర్జీ ఫోన్ చేయడంతో విత్‌డ్రాపై వెనక్కి తగ్గినట్లు ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ )లో నందిగ్రామ్‌తోపాటు రెజీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు అక్టోబర్ 6న ఉప ఎన్నికలు జరగనున్నాయి. కాగా నందిగ్రామ్ స్థానం నుంచి తాము కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తామని మమత ఇప్పటికే ప్రకటించారు. ఆమె ఈ ప్రకటన చేసిన గంటల వ్యవధిలోనే ఓ కేసులో కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్‌ను బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేయడం చర్చనీయాంశమైందిసుప్రీంను ఆశ్రయించిన మమత.తృణమూల్ కాంగ్రెస్ ఇటీవల రెండుగా చీలిపోవడం.. తమదే అసలైన పార్టీ అని ప్రకటించుకోవడంతో ఇరువర్గాల మధ్య వివాదం నడుస్తున్న



విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో పార్టీ పేరు, దాని ఎన్నికల చిహ్నమైన 'పూలు గడ్డి'ని ఉపయోగించరాదని ఇరువర్గాలకు ఎన్నికల సంఘం (జుజ) ఆదేశాలిచ్చింది. ఆ తర్వాత ఆ రెండు వర్గాలకు వేర్వేరు పేర్లు, గుర్తుల (ఖీఎ ాఎఎశీశ్రీ)ను కేటాయించింది. దీనిని సవాల్ చేస్తూ మమతా బెనర్జీ సుప్రీంకోర్టు (ూబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించారు. పిటిషన్‌లో ఈసీతో పాటు బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన రితబ్రతా బెనర్జీని ప్రతివాదిగా చేర్చారు. తన పార్టీ అసలు గుర్తింపు అయిన 'పూలు గడ్డి' గుర్తును తిరిగి పొందేవరకు పోరాడతాని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## అమ్మాయితో ట్రిప్.. భార్యను మభ్యపెట్టేందుకు ఇమిగ్రేషన్ నాటకం



: భార్యకు తెలియకుండా ఓ అమ్మాయితో ఫారెన్ ట్రిప్‌నకు వెళ్తుండగా.. పాస్‌పోర్ట్ సమస్య తలెత్తడంతో వ్యాపారవేత్త ప్లాన్ బెడిసి కొట్టింది. దానిని కవర్ చేసేందుకు భార్యకు అబద్ధం చెప్పడంతో చివరికి పోలీసులకు చిక్కాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.పుణెకు చెందిన 46 ఏళ్ల వ్యాపారవేత్త ఓ యువతితో ఫారెన్ ట్రిప్ వెళ్లడానికి ప్లాన్ చేసుకున్నారు. వ్యాపార పర్యటన నిమిత్తం మలేషియాలోని కౌలాలంపూర్ వెళ్తున్నానని తన భార్యకు చెప్పాడు. ట్రిప్ కోసం యువతితో ముంబయి విమానాశ్రయానికి( చేరుకున్నారు. ఇమిగ్రేషన్ తనిఖీల సమయంలో ఆమె గడువు ముగిసిన పాస్‌పోర్టు ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు వారిని అడ్డుకున్నారు. గడువు ముగిసిన పత్రాలతో అధికారులను మోసం చేయడానికి ప్రయత్నించినందుకు లీగల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లీగల్ చర్యలు తీసుకుంటే అమ్మాయి విషయం తన భార్యకు తెలిసిపోతుందని భావించిన వ్యాపారవేత్త ఈ విషయాన్ని కప్పిపుచ్చడానికి ఓ ప్లాన్ వేశారు.విమానాశ్రయంలోని ల్యాండ్ లైన్ నుంచి తన భార్యకు ఫోన్ చేసి, ఇమిగ్రేషన్ సమస్య () వల్ల తన మొబైల్ ఫోన్‌ను అధికారులకు అప్పగించాల్సి వచ్చిందని తెలిపారు. అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, అక్కడి నుంచి వారు మరో ప్రాంతానికి వెళ్లారు. వ్యాపారవేత్త మరుసటి రోజు కూడా భార్యతో తన వాట్సాప్ వీడియో కాల్‌లో మాట్లాడారు. ఆ తర్వాత ఆయన ఫోన్ అందుబాటులో లేకుండా పోయింది. దీంతో అతడి భార్య పోలీసులను ఆశ్రయించారు. తన భర్తను ఎవరో కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తన గురించి వెతుకుతున్నట్లు తెలుసుకున్న వ్యాపారవేత్త పోలీస్ స్టేషన్ వెళ్లి వారికి అసలు విషయం చెప్పాడు. ఫారెన్ ట్రిప్ విషయం తన భార్యకు తెలియకుండా ఉండేందుకు ఇమిగ్రేషన్ కథ అల్లినట్లు తెలియజేశారు. దీంతో ఆశ్చర్యపోవడం వారి వంతైంది.

### సంపూర్ణ మద్య నిషేధంతో
## నష్టాలే ఎక్కువ: సుప్రీంకోర్టు



దిల్లీ: సంపూర్ణ మద్య నిషేధం అసలు సమస్యను పరిష్కరించకపోగా ఇతరత్రా అనేక కష్టనష్టాలకు కారణమవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అక్రమ సారా వ్యాపారాలు, కల్తీలు, దొంగచాటు రవాణాలు, రహస్యంగా మద్యం తాగడం వంటివాటికి ఇది దారితీస్తుందని హెచ్చరించింది. ప్రభుత్వాలు పన్ను రాబడులను కోల్పోవడంతో పాటు మద్య నిషేధం అమలుకు భారీగా ఖర్చుపెట్టాల్సి వస్తుందంటూ పలు నిదర్శనాలను ప్రస్తావించింది. కల్తీమద్యం సమస్యను నివారించేందుకు గాను ఔషధేతర తయారీదారులకు విక్రయించే మిథనాల్‌కు రంగు, చేదు రుచిని జోడించాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ నిబంధనను శుక్రవారం కొట్టివేస్తూ వెలువరించిన తీర్పులో జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్ ధర్మాసనం ఈ విషయాలను పేర్కొంది. కల్తీమద్యం మరణాల నివారణకు గాను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పలు సూచనలు చేసింది"రంగు, రుచిని మార్చడం వల్లకానీ, అందుబాటులో లేకుండా చేయడం వల్ల కానీ మద్యం తాగాలన్న తీవ్రమైన తృష్ణను వ్యసనపరులు వదులుకోలేరు. దీనికి బదులుగా ఎక్సైజ్ చట్టాలను బలోపేతం చేసి మద్యం రవాణా, నిల్వ, తయారీపై కఠిన నియంత్రణలను అమలుచేయడం ఉత్తమం. మిథనాల్‌కు రంగు, చేదు రుచిని జోడించాలన్న మహారాష్ట్ర నిబంధనలు ఔషధేతర ఉత్పత్తిదారుల పరిశ్రమలను దెబ్బతీస్తాయి. మిథనాల్ విక్రయాలు, సరఫరాపై గట్టి నియంత్రణ చర్యలు అవసరం. మహారాష్ట్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నిబంధనలు రాజ్యాంగబద్ధంగా, సహేతుకంగా లేవు" అని ధర్మాసనం స్పష్టం చేసింది.

### పోలవరంలో మీ తప్పిదాలను
## మాపై రుద్దుతారేం జగన్?

జల వనరులశాఖ మంత్రి
నిమ్మల రామానాయుడు ధ్వజం




అమరావతి: పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. వైకాపా హయాంలోనే ప్రాజెక్టును రెండు దశలుగా మార్చి ం41.15 మీటర్ల ఎత్తుకు నిధులు ఇవ్వాలని కోరింది జగనేనని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో స్పందించడంతోపాటు 'ఈనాడు'తో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు తొలిదశకు నిధులు మంజూరు చేయాలంటూ అనేక సార్లు ప్రతిపాదనలు పంపింది వైకాపా ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రామానాయుడు ఇంకా ఏమన్నారంటే తెదేపా ప్రభుత్వం 2014-19 మధ్య ఎప్పుడూ పోలవరం ప్రాజెక్టును తొలిదశ, రెండో దశగావిభజించలేదు. అప్పట్లో (తెదేపా హయాంలో) 2019 ఫిబ్రవరి 11న దిల్లీలో కేంద్ర జలశక్తిశాఖకు చెందిన 141వ సాంకేతిక సలహా కమిటీ సమావేశమై పోలవరంలో ం45.72 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేలా రూ.55,548.87 కోట్లకు ఆమోదం తెలియజేసింది. 2017-18 ధరల ప్రకారం డీపీఆర్‌కు ఆమోదం లభించింది. తొలిదశ, రెండోదశ అని తెదేపా ప్రభుత్వంలో ఎక్కడైనా మేము ప్రతిపాదించామా? మీరు చేసిన తప్పిదాన్ని మా ప్రభుత్వంపై రుద్దడం ఎందుకు జగ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 2022 జనవరిలోం41.15 మీటర్ల ఎత్తు వరకు నీళ్లు నిలబెట్టేలా రూ.10,911.15 కోట్లు ఇవ్వాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీవోకు లేఖ రాయలేదా? ఆ తర్వాత జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి, పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు కూడా అనేకసార్లు వైకాపా పాలనలో ఈ మేరకు కేంద్రానికి లేఖలు రాయలేద వైకాపా హయాంలోనే 2024 ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు తొలిదశ అంచనా వ్యయాన్ని రూ.30,436.95 కోట్లుగా నిర్ధారించిన మాట వాస్తవం కాదా? ఈ ప్రాజెక్టును విధ్వంసం చేసి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది మీరు కాదపోలవరం మీరు పూర్తి చేసి ఉంటేఈ కష్టాలు ఉండేవా?వైకాపా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేసి ఉంటే ప్రస్తుత ఎల్‌నినో లాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ 400 టీఎంసీల నీటిని వినియోగించుకునేవాళ్లం. పట్టిసీమ ప్రాజెక్టును మీరు (జగన్) వృథా ప్రాజెక్టు అనలేదా? పట్టిసీమ, పురుషోత్తపట్నం పంపులు పీకేస్తామని అనలేదా? పట్టిసీమ వల్లే ఇప్పుడు కృష్ణాడెల్టాలో 6.80 లక్షల ఎకరాలకు నీరందుతోంది.

# శ్రీహరికోట రాకెట్ ప్రయోగాల విజయ రహస్యం: శాస్త్ర సాంకేతికతతో పాటు శ్రీ శంకాలమ్మ తల్లి దివ్యాశీస్సులు!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:




శ్రీహరికోట: భారతదేశం గర్వించదగ్గ రీతిలో అంతరిక్ష రంగంలో దూసుకుపోతున్న శ్రీహరికోట (షార్) గడ్డపై సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మానవ మేధస్సు ఎంతటి అద్భుతమైన టెక్నాలజీని సృష్టించినా... అక్కడ ఒక బలమైన నమ్మకం, అచంచలమైన భక్తి మాత్రం తరతరాలుగా అలాగే కొనసాగుతోంది. ఎంతటి అత్యాధునిక సాంకేతికతతో రాకెట్లను తయారు చేసినప్పటికీ, ఆ మహా తల్లి శ్రీ శంకాలమ్మను తలుచుకోకుండా, పూజించకుండా ఇక్కడ ఏ ప్రయోగం కూడా ముందుకు సాగదు, సక్సెస్ కూడా కాదు అనేది దశాబ్దాలుగా వస్తున్న సత్యం.

?నేడు సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంతగానో పరుగులు పెడుతోంది. కోట్లు వెచ్చించి తయారు చేసే రాకెట్లు, ఉపగ్రహాలను కచ్చితమైన గణనలతో అంతరిక్షంలోకి పంపుతున్నారు. అయితే, ఈ టెక్నాలజీ ఎంత గొప్పదైనా సరే, రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలంటే కచ్చితంగా శ్రీ శంకాలమ్మ తల్లి ఆశీస్సులు ఉండాల్సిందే అని ఇక్కడి శాస్త్రవేత్తలు, స్థానికులు ప్రగాఢంగా నమ్ముతారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ ప్రారంభం కావడానికి ముందే శాస్త్రవేత్తలు స్వయంగా ఆ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది.

ఎన్ని రాకెట్ ప్రయోగాలు విజయవంతం అయ్యాయంటే, ఆ వెనుక శాస్త్రవేత్తల కఠిన శ్రమతో పాటు శ్రీ శంకాలమ్మ తల్లి దయ కూడా సంపూర్ణంగా ఉందనేది ఇక్కడ ప్రతి ఒక్కరూ నమ్మే నిజం. టెక్నాలజీ మనిషికి మేధస్సును ఇస్తే, ఆ తల్లి భక్తి మనోధైర్యాన్ని, విజయాన్ని ప్రసాదిస్తుందని నిరూపిస్తూ శ్రీహరికోట గడ్డపై ప్రతీ ప్రయోగం విజయఢంకా మోగిస్తూనే ఉంది.

# దేవుడు లేడనే వారికి ప్రశ్నలు: సృష్టి రహస్యం ఏంటి చావును టెక్నాలజీ ఎందుకు ఆపలేకపోతోంది



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:


శ్రీహరికోట: ఈ సృష్టిలో మానవ మేధస్సు ఎంతో అభివృద్ధి చెందింది. సైన్స్ అండ్ టెక్నాలజీ పరుగులు పెడుతోంది. ఆకాశాన్ని తాకేలా రాకెట్లను ప్రయోగిస్తున్న మానవుడు, ప్రతి విషయంలోనూ ఎన్నో అద్భుతాలను సృష్టిస్తున్నాడు. అయితే, సమాజంలో ఎంతోమంది నాస్తికులు, వితండవాదులు "దేవుడు లేడు, ఎక్కడ ఉన్నాడో చూపించండి" అంటూ ప్రశ్నిస్తుంటారు.

మరి దేవుడు అనేవాడే లేకపోతే, ఈ అద్భుతమైన సృష్టి ఎక్కడి నుంచి వచ్చింది? ఈ విశాల విశ్వం, జీవకోటి దానంతట అదే ఎలా పుట్టాయి? ఒకవేళ దేవుడు లేడు, అంతా సైన్స్, టెక్నాలజీనే అని నమ్మేవాళ్ళు ఉంటే... మరి ఈ రోజు వైద్య రంగంలో ఇన్ని వేల హాస్పిటల్స్ వచ్చి, టెక్నాలజీ ఇంతగా అభివృద్ధి చెందినప్పటికీ మనిషి మరణాన్ని (చావును) ఎందుకు ఆపలేకపోతున్నారు?

మనిషి ఆయువును పొడిగించే టెక్నాలజీని కనిపెట్టగలరు గానీ, మరణాన్ని మాత్రం శాశ్వతంగా ఎందుకు ఆపలేకపోతున్నారు సృష్టికి మూలమైన ఈ మర్మాలను, మనిషి అంతాన్ని లేదా పుట్టుక రహస్యాన్ని సైన్స్ ఇప్పటికీ పూర్తిగా ఎందుకు కనుక్కోలేకపోతోంది? దేవుడు లేడనే వారు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, కేవలం వితండవాదం కాకుండా ప్రకృతి శక్తి ముందు మానవుడు ఎంత చిన్నవాడో దీని బట్టి అర్థమవుతుందని విశ్లేషకులు, స్థానికులు చర్చిస్తున్నారు

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో భారీగా మంటలు – తప్పిన పెను ప్రమాదం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:



శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. భద్రాచలం నుంచి పలాస వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నరసన్నపేటలోని జమ్ము జంక్షన్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

**సంఘటన వివరాలు:**

మంటలు వ్యాపించిన వైనం: బస్సు వెనుక సీటు వద్ద మొదటగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తం వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది.

సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు: ప్రమాదాన్ని ముందే గుర్తించిన ప్రయాణికులు, డ్రైవర్లు వెంటనే అప్రమత్తమయ్యారు. బస్సులో ఉన్న ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ హుటాహుటిన కిందకు దిగిపోవడంతో పెను ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం.ట్రాఫిక్ అంతరాయం – సహాయక చర్యలు: బస్సు పూర్తిగా కాలిపోవడంతో జమ్ము జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై కొద్దిసేపు తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేసి రాకపోకలను పునరుద్ధరించారు.

దర్యాప్తు: బస్సులో మంటలు చెలరేగడానికి షార్ట్ సర్క్యూట్ కారణం అయి ఉండొచ్చని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఈదురు గాలులకు 100 ఎకరాల్లో అరటి పంట నష్టం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

ఈదురు గాలులు మరియు వర్షం సృష్టించిన బీభత్సం: అనంతపురం జిల్లా, ఆత్మకూరు మండలం సనప గ్రామంలో అకస్మాత్తుగా సంభవించిన భయంకరమైన ఈదురు గాలులు మరియు భారీ వర్షం కారణంగా సుమారు 100 ఎకరాల్లో సాగులో ఉన్న అరటి పంట పూర్తిగా దెబ్బతింది.

పంట చేతికి వచ్చే తరుణంలో అనూహ్యంగా ఎదురైన ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల రైతన్నల కష్టమంతా ఒక్కసారిగా గాలిలో కలిసిపోయింది.

**రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాలు:**

ఎకరా అరటి తోట సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు మరియు నిర్వహణ నిమిత్తం రైతులు సుమారు రూ. 1 లక్ష వరకు పెట్టుబడి పెట్టారు.

ప్రస్తుతం గాలివాన కారణంగా చెట్లు పూర్తిగా నేలకొరగడంతో పెట్టిన పెట్టుబడి కూడా దక్కక, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలన మరియు డిమాండ్‌లు:**

దెబ్బతిన్న అరటి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రైతులకు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం మరియు వ్యవసాయశాఖ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలని, అర్హులైన ప్రతి రైతుకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

# భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్‌గా బొత్స అనూష నియామకం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:



**ఉత్తరాంధ్ర రాజకీయాల్లో కీలక పరిణామం:**

ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీ నుంచి మజ్జి శ్రీనివాస్ అలియాస్ చిన్న శ్రీను రాజీనామా చేయడంతో ఖాళీ అయిన భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పదవికి డాక్టర్ బొత్స అనూషను నియమిస్తూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**నియామకానికి దారితీసిన పరిస్థితులు:**

విజయనగరం జెడ్పీ చైర్మన్‌గా ఉన్న చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలో చేరడంతో భీమిలిలో వైఎస్సార్‌సీపీకి కొత్త నాయకత్వం అవసరమైంది.

ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అయిన బొత్స అనూషకు భీమిలి బాధ్యతలు అప్పగించి, పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేసింది.

ముందడుగు మరియు రాజకీయ ప్రాధాన్యత:

ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు కొనసాగుతుండగా, అక్కడ పార్టీ కేడర్‌ను ఏకతాటిపైకి తెచ్చి సమర్థవంతంగా ముందుకు నడిపించే బాధ్యతను డాక్టర్ బొత్స అనూషకు అప్పగించడం ద్వారా ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వ్యూహాత్మక మార్పునకు వైసీపీ శ్రీకారం చుట్టింది.

# వాతావరణ పరిరక్షణకు, సామాన్యుడి ఆర్థిక భద్రతకు హైడ్రోజన్ వాహనాలే శరణ్యం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న ప్రజలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

**వాతావరణ కాలుష్య నివారణే లక్ష్యం:**

పర్యావరణానికి కాలుష్యం నుండి పూర్తిగా విముక్తి కల్పించి, వాతావరణాన్ని కాపాడుకోవడానికి హైడ్రోజన్ ఇంధన రవాణా విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా కోరుకుంటున్నారు. పెట్రోల్, డీజిల్ ధరల భారం మోయలేక సతమతమవుతున్న సామాన్యుడికి హైడ్రోజన్ వాహనాలు కొండంత అండగా నిలుస్తాయని ప్రజలు గట్టిగా అభిప్రాయపడుతున్నారు.

పెట్రోల్ ఖర్చుల నుండి భారీ ఉపశమనం:

ఇండియాలో ప్రస్తుతం సామాన్య మానవుడు సంపాదించే సంపాదనలో సింహభాగం పెట్రోల్




మరియు డీజిల్ కొనుగోళ్లకే ఖర్చుయిపోతోంది. ఒకవేళ హైడ్రోజన్ కార్లు, బైకులు, బస్సులు మరియు ఇతర వాహనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, ఇంధన ఖర్చులు సగానికి సగం ఆదా అవుతాయని నిపుణులు మరియు ప్రజలు పేర్కొంటున్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల సంపాదన వారి వద్దే మిగిలి, ఆర్థిక వెసులుబాటు మరింత పెరుగుతుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల డిమాండ్:**

సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, కాలుష్య నియంత్రణకు హరిత ఇంధనమే ఏకైక మార్గమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే దేశంలో హైడ్రోజన్ రైలును ప్రారంభించిన నేపథ్యంలో, అదే బాటలో హైడ్రోజన్ కార్లు, బస్సులు మరియు ఇతర అన్ని రకాల వాహనాలను తక్షణమే రోడ్లపైకి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు సామాన్యుడి ఆర్థిక ఇబ్బట్లు తొలగించేలా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి.

# అమరావతిలో కొత్తగా 20 వేల ఎకరాల భూసేకరణ: మంత్రి నారాయణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

**అమరావతిలో మరో 20 వేల ఎకరాల భూసేకరణకు కసరత్తు:**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు భూ సమీకరణ ప్రక్రియను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది ఎకరాలను సేకరించిన ప్రభుత్వం, తాజాగా రాజధాని సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మరో 20 వేల ఎకరాలను సేకరించాలని గట్టిగా యోచిస్తోంది.

**భూసేకరణ ప్రధాన ఉద్దేశం మరియు ప్రణాళికలు:**

అమరావతి రాజధానిలో అత్యాధునిక సౌకర్యాలతో



కూడిన ఎయిర్‌పోర్ట్ (విమానాశ్రయం) ఏర్పాటు చేయడంతో పాటు, విశాలమైన రోడ్లు, బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (మౌలిక వసతులు) మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం ఈ భూమిని పూర్తిగా ఉపయోగించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. విమానాశ్రయానికి అనుసంధానంగా ఉండే ఆధునిక రహదారుల నిర్మాణం, రవాణా సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతుల కల్పనకు ఈ భూసేకరణ ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.

**క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు:**

ఈ భూసేకరణకు సంబంధించిన అన్ని రకాల ప్రతిపాదనలను త్వరలోనే జరగబోయే మంత్రివర్గ (క్యాబినెట్) సమావేశంలో ప్రవేశపెట్టి, ప్రభుత్వం నుంచి అధికారిక ఆమోదం పొందనున్నట్లు ఆయన వెల్లడించారు. క్యాబినెట్ ఆమోదం లభించిన వెంటనే తదుపరి ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు సమాచారం.

# నిర్మల్‌లో యువతకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సహకారంతో ఉచిత ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

ఈ నెల 28వ తేదీ సోమవారం నుంచి నిర్మల్‌లో శిక్షణతరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నఅభ్యర్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ సబ్జెక్టులపై శిక్షణ, పరీక్షల విధానంపై



అవగాహనతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు.

పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించి బయోడేటాను సమర్పించి శిక్షణలో అడ్మిషన్ పొందాలని ఎస్పీ సూచించారు. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిర్మల్ జిల్లా యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# రాయికల్ పట్టణ ప్రజలకు లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం!! రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌ల ఏర్పాటు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.30 లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్‌లు (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు) ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.

రాయికల్ మండలంలో గృహజ్యోతి పథకం అమలుకు సుమారు రూ.11.70 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన డీడీ చెల్లించిన వారికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాకు చర్యలు

ఈ వర్షాకాలంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పీక్ స్థాయికి చేరినప్పటికీ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్ అందించేందుకు 14 రూపాయలకు యూనిట్ చొప్పున ప్రభుత్వం విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఉచిత విద్యుత్‌తో పాటు రుణమాఫీ, రైతుభరోసా తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. 2026 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.12,385 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందని తెలిపింది అన్నారు.

రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

మైతాపూర్--రామాజీపేట బ్రిడ్జి పనులు పూర్తి చేశామని, మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.

గతంలో సీనియర్ నాయకులు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పూర్తి కాలేని బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని అన్నారు .

బోర్నపల్లి బ్రిడ్జికి నిధులు తానే కేటాయించానని చెప్పుకునే సీనియర్ నాయకులు బోర్నపల్లి--రేచపల్లి--తాట్లవాయి ప్రాంతాలకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు ఇప్పించలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

గతంలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీంతో కొత్త అభివృద్ధి పనులను





కూడా ప్రారంభించేందుకు అవకాశం ఏర్పడుతోందన్నారు.

ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ పట్టణ, మండల అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ రాయికల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.

రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు సర్పంచులు రాయికల్ పట్టణ మండల నాయకులు విద్యుత్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ అశోక్ నగర్లో వినాయకుడి దగ్గర అన్నప్రసాదం పెద్ద ఎత్తున ప్రజలు హాజరు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రెండో వార్డ్ అశోక్ నగర్ లో గణేశుని విగ్రహం వద్ద అన్నప్రసాదశీ కు భారీ ఎత్తున ప్రజలు చేరుకున్నారు మొదలు వినాయకుని పూజలు చేసి అన్నా ప్రసాదాన్ని ఆరగించారు ఈ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగిందని నిర్వాహకులు చిలువేరి సురేష్ తెలిపారు






## ఉప్పు కిలో రూ.1.. రైతులు కన్నీరు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

ఉప్పు సాగు రైతులకు తీవ్ర నష్టాలు – పడిపోయిన ధరలు: వంటల్లో నిత్యం ఉపయోగించే ఉప్పును పండించే రైతన్నలకు ప్రస్తుతం ఘోరమైన నష్టాలు మిగులుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు పడకపోవడంతో ఉప్పు భారీగా ఉత్పత్తి అయింది, దీనివల్ల మార్కెట్‌లో ధరలు పూర్తిగా పతనమయ్యాయి. గతంలో టన్ను ఉప్పు ధర రూ. 2,500 నుండి రూ. 4,000 వరకు పలకగా, ప్రస్తుతం అది రూ. 1,000 లోపునకు అనగా కేవలం కేజీ రూపాయి చొప్పున మాత్రమే లభిస్తోంది.

**వ్యాపారుల దోపిడీ - మార్కెట్ వ్యత్యాసాలు:**
కొన్ని ప్రాంతాలలో అయితే ఏకంగా 60 కేజీల ఉప్పు బస్తాను వ్యాపారులు కేవలం రూ. 70 కే కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారు.
కానీ, బహిరంగ మార్కెట్‌లోని దుకాణాలలో మాత్రం క్రిస్టల్ సాల్ట్ కేజీ రూ. 25 వరకు విక్రయిస్తుండటం గమనార్హం.

సాగు చేయడానికి పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు.
ఎక్కడెక్కడ సాగు జరుగుతుందిఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మిడి ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలో ఉప్పు సాగు ఎక్కువగా జరుగుతోంది. కష్టపడి పంట పండించినా సరైన గిట్టుబాటు ధర దక్కక ఉప్పు సాగు రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉప్పు రైతును ఆదుకోవాలని, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

## జగన్ యూరప్ పర్యటనకు కోర్టు షరతులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

**యూరప్ పర్యటనకు సీబీఐ ప్రత్యేక కోర్టు అనుమతి:**
ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి 15 రోజుల యూరప్ పర్యటనకు హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ స్పెషల్ కోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. అక్టోబర్ 1 నుండి నవంబర్ 30 మధ్య ఏదైనా 15 రోజులు ఆయన తన భార్య భారతిరెడ్డితో కలిసి యూరప్ వెళ్లేందుకు కోర్టు అనుమతించింది.

**కోర్టు విధించిన కీలక షరతులు మరియు నిబంధనలు:**
విదేశాల్లో ఉన్నప్పుడు వాడే ఫోన్ నంబర్, ఈ-మెయిల్ వివరాలను సీబీఐకి ముందుగానే అందించాలని కోర్టు ఆదేశించింది. పర్యటనకు సంబంధించిన సమాచారాన్ని కూడా ముందే తెలియజేయాలని కోర్టు స్పష్టం చేసింది.



పర్యటన వెనుక ప్రధాన ఉద్దేశం:
అక్కడ చదువుకుంటున్న తమ కూతుళ్లతో కొంత సమయం గడపడానికి జగన్ ఈ యూరప్ పర్యటనను చేపట్టనున్నారు.

## భారత్‌లో డెంగ్యూ టీకా 'క్యూడెంగా' త్వరలో విడుదల




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

**డెంగ్యూ నివారణకు 'క్యూడెంగా' టీకా ప్రవేశం:**
జపాన్ దేశానికి చెందిన ప్రముఖ 'టకేడా' సంస్థ అభివృద్ధి చేసిన డెంగ్యూ వ్యాక్సిన్ 'క్యూడెంగా' (టీఏకే-003) త్వరలోనే మన భారతదేశంలో అందుబాటులోకి రానుంది. ఈ ప్రాణాలను రక్షించే టీకా పంపిణీ కోసం భారతదేశ ప్రముఖ ఔషధ సంస్థ అయిన 'డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్' ప్రత్యేకంగా ఒప్పందం కుదుర్చుకుంది.

**మార్కెట్లోకి ఎప్పుడు రానుంది?:**
కేంద్ర ఔషధ నియంత్రణ మండలి (సీడీఎస్‌సీఓ) నుండి అన్ని రకాల అనుమతులు లభించిన ఈ టీకా, 2027 సంవత్సరం ప్రారంభ నాటికి మార్కెట్లోకి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది.

**ఎవరు తీసుకోవడానికి అర్హులు?:**
4 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ డెంగ్యూ టీకాను సురక్షితంగా తీసుకోవచ్చు.
ప్రతి సంవత్సరం వర్షాకాలంలో విజృంభించే డెంగ్యూ జ్వరం బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఈ నూతన వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని వైద్య నిపుణులు భావిస్తున్నారు.

## వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యంపై గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా విబిజి రామ్ జి, సెర్ప్ సిబ్బందితో జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అవగాహన సమావేశం నిర్వహించారు.

సమావేశంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, చెత్తను వివిధ పద్ధతుల్లో వేరు చేయడం, తగ్గించడం, పునర్వినియోగం, పునరుత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం పై కూలంకషంగా వివరించారు. వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధానాలు, పరిశుభ్రత, పారిశుధ్యం, చెత్త నిర్వహణ పద్ధతులపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామాలు





పచ్చదనంతో, పరిశుభ్రంగా వికసించాలంటే సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని, పర్యావరణహిత స్థిరమైన జీవన పద్ధతులను పెంపొందించుకోవాలని వివరించారు. అనంతరం అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు,

## అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి .



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన మోక్ష కర్ర గణపతిని మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.
మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామస్థులు, గౌరవ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి సన్నిధిలో గణనాథుని ఆశీస్సులు తీసుకొని . గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో నెలకొన్న భక్తి వాతావరణాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి. రాజన్న మాజీ ఎంపీపీ లలిత. భోజన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఆసమ్ మాధవ్ గైక్వాడ్ సాయినాథ్ అబ్దుల్లాపూర్ గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విఠల్ రెడ్డిని గ్రామస్థులు మర్యాదపూర్వకంగా

## రాయికల్ పట్టణ ప్రజలకు లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం!! రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌ల ఏర్పాటు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.30 లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్‌లు (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు) ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.
రాయికల్ మండలంలో గృహజ్యోతి పథకం అమలుకు సుమారు రూ.11.70 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన డీడీ చెల్లించిన వారికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.
విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాకు చర్యలు
ఈ వర్షాకాలంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పీక్ స్థాయికి చేరినప్పటికీ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్ అందించేందుకు 14 రూపాయలకు యూనిట్ చొప్పున ప్రభుత్వం విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందని తెలిపారు.
తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఉచిత విద్యుత్‌తో పాటు రుణమాఫీ, రైతుభరోసా తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.
మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు.
2026 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల

## జగిత్యాల నియోజకవర్గంలో మూడుసార్లు చీకొట్టిన అధికారులపై నీకు పెత్తనం మెందుకు అభివృద్ధి జరగద్దా!! నీవు చేయక మమ్మల్ని చేయకుండా అడ్డుపడడం ఎందుకు-?

**అని ప్రశ్నించిన-- ధరూర్ క్యాంప్‌లో నూతన రహదారులు, తాగునీటి ట్యాంక్ , పైప్ లైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో- కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

అభివృద్ధికి అడ్డు రావడం ఆనవాయితీగా చేస్తున్న పరోక్షంగా జీవన్ రెడ్డిని అంటూ ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి ఏం చేశావు అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అభివృద్ధికి అడ్డు రాకుండా ఎన్నో పనులు నీవు చేసి ఉండేది కదా యావరు రోడ్డు నువ్వు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉండి జగిత్యాలకు ఏం చేశావు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బోర్నపల్లి బ్రిడ్జి గొప్పలు చెప్పుకుంటున్నావే తప్ప నువ్వు చేసింది ఏమీ లేదని పనిచేసే వారికి అడ్డంకు రావద్దని నేను చేసేది అభివృద్ధి దానికి అధికారులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం వారు జిల్లాను వదిలిపోయే విధంగా చేశారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా అభివృద్ధికి నేను రెడీ నేను చేసిన తప్పంటూ ఏది లేదు ప్రజలకు బాగుండాలని అభివృద్ధి జరగాలని జగిత్యల నియోజకవర్గంలో ఎన్నో పనులు చేస్తున్నానని మూడుసార్లు ఓడిపోయి నిన్ను చీకొట్టిన నీతో అభివృద్ధి కాదని జగిత్యాల ప్రజలు నమ్మారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆరోపించారు
జగిత్యాల ధరూర్ క్యాంప్ రామాలయం నుంచి మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల వరకు నిర్మిస్తున్న నూతన రహదారి పనులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,



మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి కలిసి పరిశీలించారు. రహదారి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.
అనంతరం కొత్త బస్టాండ్ లో చేపడుతున్న నూతన వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా పనులను సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
మెడికల్ కాలేజీ, ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు, తాగునీటి వసతి కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.
జగిత్యాల అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించవద్దు అని ప్రజలు వరుసగా మూడు సార్లు తిరస్కరించిన అదే పనిగా అధికారులకు, అభివృద్ధి పనులకు అడ్డు రావడం బాధాకరం అన్నారు.
జగిత్యాల పట్టణంలో నాణ్యతతో పనులు జరుగుతున్నాయి అని,వర్షం వల్ల బీటీ రోడ్డు కొత్త దెబ్బతింది అని నాణ్యతతో పనులు పూర్తి చేస్తారని అన్నారు.
ప్రజలు ఆలోచన చేయాలని ప్రజల సహకారం తో జగిత్యాల అభివృద్ధి చేస్తాం అన్నారు.



జగిత్యాల మున్సిపల్ పరిధిలో దుకాణ సముదాయాల అద్దె లపై మున్సిపల్ కమిషనర్ స్థటి మార్కెట్ లో ఉన్న విలువ ఆధారంగా సమీక్ష చేయాలని,అద్దె చెల్లించని వారికి నోటీసులు అందజేసి సీజ్ చేస్తున్నారని తెలిపారు.
కుల మత పార్టీలకు అతీతంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి అంతిమ లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు.
ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్, ఆర్ అండ్ బి డిఈ సత్యనారాయణ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గోలి శ్రీనివాస్,టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు జుంబర్తి రాజ్ కుమార్ కోరుకంటి రాము తిరుమలయ్య చీటి లక్ష్మీనారాయణ ,నాయకులు సుధాకర్ రావు ప్రభాకర్ చందా పృథ్వీ అరుముల్ల పవన్ కప్పల శ్రీకాంత్ రమేష్ స్వామి ఈశ్వర్ మున్సిపల్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

""ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామీశీడ్ల వాణి, శ్రీనివాస్ హాజరు కాలేదు సమిష్టి నిర్ణయం కాదని తెలుస్తుంది ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయంగా ఉన్నట్టు తెలుస్తుంది---కొసమెరుపు ""

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలినో ప్రభావం వల్ల మంచి నిటీకి కొరత రాకుండా మోతే చెరువు, చింతకుంట చెరువు, మరమ్మత్తులకు మూడు కోట్ల 60 లక్షలు,మూడు కోట్ల 16 లక్షలు,చెరువులకు నిధులు వచ్చాయని నీటి కొరత ఉండకుండా ఫిల్టర్ బెల్ట్, అలాగే పైపులైన్లు రిపేర్ చేయాలని జగిత్యాల పట్టణంలో ఏ వాడలలో సిసి రోడ్లు కానీ మురికి



కాలువలు గాని లేనియెడల అక్కడ నిర్మించాలని అలాగే ఇందిరమ్మ కాలనీకి డబుల్ బెడ్ రూమ్ లోకి 20 సంవత్సరాల నుండి జగిత్యాల నుండి వాటర్ పైప్ లైన్ ద్వారా నిరు వెళుతున్నాయని అలాగే అక్కడ నూతులు వాటిని మరవత్తు చేసి అక్కడ శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని నీటి కొరత ఉండకుండా చర్యలు తీసుకుంటామని అలాగే స్మశాన వాటిక మురికి కాలువలు సిసి రోడ్లు కూడా వేయాలని నిర్వహించామని జగిత్యాల పట్టణానికి 62.50 కోట్ల రూపాయలు నిధులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు
పట్టణంలో అవశ్యకంగా ఉన్న నూతనంగా అభివృద్ధి చేయనున్న సిసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పట్టణంలో తాగు నీటి---సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అందించే విషయం,నూతన వాటర్ ట్యాంక్ ,పైప్ లైన్ ల నిర్మాణం మరియు పట్టణ పారిశుద్యం విషయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో ఎస్ఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డి ఈ వరుణ్, ఏఈ.లు దీపక్ రాహుల్ దివ్య మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వంజరుపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించబడిన మహిళ సంఘానికి ప్రారంభోత్సవం..

**""ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామీశీడ్ల వాణి, శ్రీనివాస్ హాజరు కాలేదు సమిష్టి నిర్ణయం కాదని తెలుస్తుంది ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయంగా ఉన్నట్టు తెలుస్తుంది---కొసమెరుపు ""**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

జగిత్యాల రూరల్ మండలం వంజరు పల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీపార్వతి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్అలాగే వంజరిపల్లి గ్రామ ఉప



సర్పంచ్ తిరుపతి కి ఇటీవల గుండె శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య,సర్పంచ్ గంగమల్లయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బాల ముకుందం, ఎమ్మార్వో హకీమ్ ,ఎస్సై ఉమా సాగర్, సర్పంచులు వంశీ, మాజీ ఎంపీటీసీకూడుకల లక్ష్మణ్,,ఎంపీవో రవి బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు డీలర్ రవి,మాజీ ఉప సర్పంచ్ హరీష్ మాజీ సర్పంచ్ గంగారం ఖవ విజయ్ ఏపీఎం రాజు జిల్లా యూత్ ఉప అధ్యక్షులు సాయి,అధికారులు మహిళ సమాఖ్య సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లాఅవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ కేటాయింపుల్లో దళిత మహిళకు అన్యాయం జరిగింది.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

న్యాయం చేయాలని బక్కి వేంకటయ్య తెలంగాణ రాష్ట్ర SC,St కమీషన్ కు వినతి పత్రం అందజేసిన, పోలే నరేందర్ పి యు జెఏసి చైర్మన్ తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు,

మహబూబ్‌నగర్ జిల్లాకు గల అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల ఎంపికలో మొత్తం 29 ఏజెన్సీలు ఎంపానెల్ చేయగా, అందులో కేవలం 19 ఏజెన్సీలను మాత్రమే వినియోగించడం జరిగింది. మిగిలిన 10 ఏజెన్సీలను రిజర్వ్‌లో ఉంచినట్లు మా దృష్టికి వచ్చింది. అయితే రిజర్వ్‌లో ఉన్న ఈ ఏజెన్సీల విషయంలో దళిత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా అన్యాయం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

స్థానికంగా ఉన్న దళిత మహిళలకు అనుభవం ఉన్నప్పటికీ, వారికి ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా రాజకీయం పరమైన ఒత్తిళ్లతో కొంతమంది వ్యక్తులకు మాత్రమే కాంట్రాక్టులు కేటాయించినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి, దళిత మహిళలకు న్యాయం చేయాలని మనవి చేస్తున్నాము. దళిత మహిళలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు. వారికి ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. కానీ అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కేటాయింపుల్లో దళిత మహిళలకు అన్యాయం జరిగితే అది సామాజిక న్యాయానికి విరుద్ధం. కాబట్టి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన దళిత మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అనేక మంది దళిత మహిళలు ఈ అన్యాయంతో నిరాశకు గురవుతున్నారు. వారికి తక్షణమే న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కేటాయింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము.



ఈ యొక్క కార్యక్రమంలో పోలే నరేందర్ పి యు జెఏసి చైర్మన్ తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాక్ వ్యవస్థాపకులు గడ్డం రాజు బి స్ ఫ్ ఐ స్టేట్ సెక్రటరీ, నరేందర్ బి సి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు, దళిత సంఘం విజయ్,వినయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రేసులో సీపీఐ తరపున ఆ న్యాయవాదేనా?

**సీపీఐ తరపున బరిలోకి దిగే యోచనపై రాజకీయ వర్గాల్లో చర్చ.**
**న్యాయవాదిగా, ప్రజా సమస్యలపై పోరాటాలతో గుర్తింపు పొందిన వ్యక్తి**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి, రాష్ట్రజిల్లా స్థాయి నాయకుడు,ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు పేరుపై పార్టీ శ్రేణుల్లో చర్చలు జరుగుతున్నట్లు పూర్తి సమాచారం.

న్యాయవాద వృత్తితో పాటు ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పౌర సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడం ద్వారా జూనెబోయిన శ్రీనివాసరావు స్థానికంగా గుర్తింపు పొందారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వాటిపై నిరంతరం



ప్రశ్నించడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన అంశాలుగా వారు పేర్కొంటున్నారు.చైర్మన్ పదవిపై ఆసక్తిమున్సిపల్ చైర్మన్ పదవికి సిపిఐ తరఫున శ్రీనివాసరావు పోటీ చేసే అవకాశం ఉందన్న చర్చ నేపథ్యంలో స్థానిక రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

అభిమానుల్లో కొత్తచర్చజూనెబోయిన శ్రీనివాసరావుకు వివిధ సామాజిక వర్గాల్లో బలమైన పరిచయాలు, ప్రజా సమస్యలపై పనిచేసిన అనుభవం ఉన్నందున ఆయన అభ్యర్థిత్వంపై విస్తృత చర్చ జరుగుతుంది.బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలు, ఓసీ వర్గాలకు చెందిన ప్రజలతోనూ ఆయనకు ఉన్న వ్యక్తిగత పరిచయాలు రాజకీయంగా ఉపయోగపడవచ్చని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజలు కోరుకునేది ఎవరు?

మున్సిపల్ చైర్మన్ అంటే కేవలం రాజకీయ పదవి మాత్రమే కాదని, పట్టణ అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పట్టణ ప్రణాళిక వంటి అనేక అంశాలపై నిర్ణయాలు తీసుకునే కీలక బాధ్యత అని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

అందుకే ఈసారి “ఎవరు చైర్మన్ అవుతారు?” అనే ప్రశ్నతో పాటు “పట్టణ సమస్యలను ఎవరు సమర్థవంతంగా పరిష్కరిస్తారు?” అనే ప్రశ్న కూడా ప్రజల్లో చర్చకు వస్తోంది.

దీని నిమిత్తం జూనెబోయిన శ్రీనివాసరావు అభ్యర్థిత్వం ఖరారైతే, జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల రాజకీయ సమీకరణాల్లో మార్పు తీసుకువస్తుందన్నది వేచి చూడాల్సిందే.

# బీడీలు చుట్టే మహిళా కార్మికురాళ్లకు కొత్తగా పింఛన్ ఇవ్వరా ఆనీ ప్రశ్నించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

రాష్ట్రములో దోపిడి ప్రభుత్వం నడుస్తుందని అన్ని అబద్ధాలేనని ఎంతో కష్టపడుతూన్నా బీడీ కార్మికులకు పింఛన్లు కొత్త వారికి ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డి ఆరోపించారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఇటిక్యాల రోడ్ లో గల గౌడ సంఘం ఎదురుగా సర్దర్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహశీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జీవన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడాడు ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీ కావాలి కానీ అన్ని అబద్ధాలు చెప్పడం ప్రతి మహిళకు 2500 ఫీశీచన్ ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని ఇలాంటి అబద్ధాలు అడుతు ప్రభుత్వ కొనసాగుతున్నారని ఆరోపించారు

తెలంగాణ తెచ్చింది!! కెసిఆర్ పరిపాలనలో ఎంతో సంతోషంగా ప్రజలు ఉన్నారని రైతులకు రైతు భరోసా 15000 ఇస్తానని ఇంతవరకు కేవలం 12000 మాత్రమే ఇస్తున్నాడని సి కూడా అది కూడా రైతులకు రెండు రెండుసార్లు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు

ఈ సందర్భంగా రాయికల్ గౌడ సంఘ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్ మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అలాగే జగిత్యాల జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ మునిసిపల్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి లకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్

అలాగే విగ్రహధాత వేముల ప్రభాకర్ జీవన్ రెడ్డి, దావ వసంత సురేష్, తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డిలకు సాల్వతొ సత్కరించారు ఈ సందర్భంగా వేముల ప్రభాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నా భార్య చంద్రభాగా జ్ఞాపకార్థం పెట్టడం జరిగిందని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మునిసిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్,వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు అనిల్ కుమార్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మహేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జగిత్యాల లో గణేష్ నవరాత్రి వేడుకల్లో శ్రీరాంనగర్‌లో భక్తులతో కలిసి పలు పూజల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాళ జ్యోతి లక్ష్మణ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

జగిత్యాల పట్టణంలోని శ్రీరాంనగర్‌లో శివతనయ భక్త బృందం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, కుంకుమపువ్వు పూజ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆడువాల జ్యోతి లక్ష్మణ్, అనంతరం భక్తులతో కలిసి కుంకుమపువ్వు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకల్లో పాల్గొని భక్తులతో మమేకమై, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు ప్రోత్సాహాన్ని అందించారు అలాగే గణేష్ నవరాత్రి వేడుకల్లో భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి అరవింద్ నగర్ లో రావణ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి వేడుకల్లో అడివాల జ్యోతి లక్ష్మన్ పాల్గొని స్వామివారి దర్శించుకుని అనంతరం నలభై వార్డు మూచి బజార్లో భగత్ సింగ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు అదేవిధంగా జగిత్యాల పట్టణంలోని 41 రైజింగ్ గైస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద పూజలు చేసి నా అదవల జ్యోతి లక్ష్మన్ పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యత సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు యువత



ఆధ్వర్యంలో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు ఈ సందర్భంగా శ్రీరాంనగర్ వాసులు, శివతనయ భక్త బృందం సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొడ్ల జగదీశ్, భగవత్ బాంధవులు భక్తులు, మహిళలు, యువత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే సౌండ్‌పై పోలీసుల సూచనలు





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు, డీజే నిర్వాహకులు, పండుగలు మరియు ఇతర కార్యక్రమాల నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఆసుపత్రులు, పాఠశాలలు మరియు ఇతర సున్నిత ప్రాంతాలకు సమీపంలో డీజే సౌండ్‌ను పూర్తిగా నియంత్రించాలి. ఆయా ప్రాంతాలకు కనీసం 50 మీటర్ల పరిధిలో అధిక శబ్దంతో డీజేలు నిర్వహించకుండా, శబ్ద తీవ్రతను పూర్తిగా తగ్గించుకోవాలి.ప్రజలకు, విద్యార్థులకు, రోగులకు మరియు వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పోలీసుల సూచనలను ఉల్లంఘించినట్లయితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయి.

ఈ విషయాన్ని పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేస్తూ, అందరూ పోలీసులకు సహకరించవలసిందిగా కోరడమైనది.

పెనుగంచిప్రోలు పోలీస్
ఎన్టీఆర్ జిల్లా. ఎస్సై కే అర్జున్

# వెల్దండలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శ్రీరామ్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేయించమని తెలిపారు.

ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల విద్యుత్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుతుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కోసం



ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, నాయకులు క్యాసరాపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, బాలరాజ్, ఎస్, శేఖర్ , ముదిగొండ రమేష్,పి దేవేందర్, యాదయ్య, సంతోష్ కుమార్, లేన్మన్ లక్ష్మణ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ వడ్డెర కాలనీలో విఘ్నేశ్వర స్వామి మంటపం వద్ద సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు అన్న ప్రసాదం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్ ఒడ్డెర కాలనిలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వర స్వామి మంటపం వద్ద శనివారం మహిళలు సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. స్త్రీ సౌభాగ్యాల చిహ్నం కుంకుమ అని హిందూ ధర్మం లో కుంకుమ ధరించడం వల్ల దృష్టి దోషాలు తొలగిపోయి సుఖసంతోషాలు చేకూరుతాయని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ



వివరించారు

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అల్లెపు రవి,ఆలకుంట భీమయ్య,చెల్ల చంద్రయ్య బోదాసు శంకర్,సూర రాజు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

# జగ్గయ్యపేటలో సర్వీస్ ఇనాం భూ బాధితుల క్షోభా యాత్ర



**ఎన్టీఆర్ సర్కిల్ వరసిద్ధి వినాయక మందిరం నుంచి బలుసుపాడు రోడ్డు పాత వెంకటేశ్వర స్వామి గుడి వరకు వెనక్కి నడుస్తూ వినూత్న నిరసన**
**ప్రారంభించిన జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

జగ్గయ్యపేటలో సర్వీస్ ఈనాం భూ బాధితులు శనివారం వినూత్నంగా క్షోభాయాత్ర యాత్రను నిర్వహించారు.

పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న వరసిద్ధి వినాయక స్వామి మందిరం నుంచి బలుసుపాడు లోని స్వయం వ్యక్త (పాత) వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు వెనక్కి నడుస్తూ వినూత్నంగా క్షోభాయాత్ర నిర్వహించారు.

ఈ యాత్రను జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల



సీతమ్మ నల్ల జెండా ఊపి ప్రారంభించారు. యాత్ర మెయిన్ రోడ్డు నుండి గుడి వరకు సాగింది. తొలుత వరసిద్ధి వినాయక స్వామి వారికి, యాత్ర ముగింపులో వెంకటేశ్వర స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ప్రభుత్వం 2013లో చట్టం చేసి 1956 నుంచి అమలు చేస్తూ లక్షలాది మందిని ప్రభుత్వం బలవంతంగా తిరోగమనంలోకి నెట్టివేసిందని రాష్ట్ర సర్వీస్ ఇనాం భూ బాధితుల సంఘం ప్రతినిధులు చింతపల్లి ప్రసాద్ యలవర్తి అచ్యుతరామయ్య, గద్దె సుధీర్, నూకల బాలకృష్ణ వరగాని సుదాకర్ లు విమర్శించారు. 16/2013 చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని 1956 ఇనాం ఆబాలిషన్ యాక్ట్ ను పునరుద్ధరించాలని వారు స్వామిని ప్రార్థించి, తమ భూములపై నిషేధం ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించమని వేడుకున్నారు.

# వినాయక చవితి వేడుకల్లో అన్నదానం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**

సెప్టెంబర్ 19న మధ్యాహ్నం ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం సమీపంలోని మేధా హౌసింగ్ కాలనీవాసుల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కాలనీవాసులను పలువురు అభినందించారు.



# పాలన చేతగాక...రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ హై కోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు..

**పార్టీ ఫిరాయింపుల సూత్రధారి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు..**
**మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి.**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా తొలి చైర్పర్సన్ దావసంతసురేష్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
ఎల్ నినో ప్రభావంతో దుర్భిక్ష పరిస్థితుల్లో నీరు ఎలా అందించాలని అని ఆలోచించకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.
అన్నారం సుందిల్ల పంపు హౌస్ లు రాష్ట్రప్రభుత్వంఉపయోగించుకోవచ్చు అని ఎన్ డి ఎస్ ఏ పేర్కొంది.
తెలంగాణ ను కరువు నుండి కాపాడే అవకాశం ఉన్నప్పటికీ, కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీరిస్తే కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని భేషజాలకు పోయి పంపు ఆన్ చేయడం లేదు.కేసీఆర్ విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు చేసి, వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫర చేశారని, రేవంత్ రెడ్డి ఎందుకు సరఫరా చేయడం లేదు.. ఇది మీ చేతగాని పాలన కాదా..అని నిలదీశారు.
ప్రధాన ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపి, కనీసం రైతులను ఏవిదంగా ఆదుకోవాలనే తీర్మానం చెయ్యలేదు. నాగేందర్ పై వేటు పడబోతుంది అని ముందే ఊహించింది.. ఒక పార్టీ బీ ఫారం నుండి గెలిచి మరో పార్టీ బీ ఫారం పై పోటీ చేసిన నాగేందర్ పై వేటు చర్చకు రాకుండా కెసిఆర్ భూమి పాలిటిక్స్ చేస్తున్నారు.
కేసీఆర్ ఫామ్ హౌస్ కు కిలోమీటర్ దూరం లో భూమి కబ్జా చేసుకున్నారంటూ రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా కెసిఆర్ పై బట్ట కాల్చి మీదేస్తున్నారు. కేసీఆర్ కు ఉన్నది కేవలం 67 ఎకరాలు మాత్రమే.. రేవంత్ రెడ్డి కుటుంబానికి వందల ఎకరాలు ఉన్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 200 మంది దళితులకు అసైన్డ్ భూములు ఇచ్చారు. అందరికీ పాసు బుక్కులు, విద్యుత్ కనెక్షన్, రైతు బంధు పొందుతున్నారు.
రేవంత్ రెడ్డి మీ అసమర్థ పాలన..రాష్ట్రానికి శాపంగా మారింది.. ఆరు గ్యారంటీల హామీలు అమలు లో వైఫల్యం..దానం నాగేందర్ రెడ్డి పై హై కోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు..జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్ రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్న అంటావు కదా...మల్లికార్జున ఖర్గే తో కూడా పని చేస్తున్నావా..గాంధీ భవన్ ముఖ్యమంత్రి కార్యాలయమా..గాంధీ భవన్ కు ఎలా వెళ్ళావో చెప్పాలి..రైతుల సమస్యలు చర్చకు రాకుండా.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు..
ఎన్నికల్లో పేర్కొన్న ఆస్తులకన్నా ఎక్కువ ఉంటే తీసుకోవాలి అని కేటీఆర్ సవాలు విసురారని గుర్తు చేశారు.పార్టీ ఫిరాయింపులకు స్క్రీన్ ప్లే డైరెక్షన్ అంతా.. రేవంత్ రెడ్డి యే..రేవంత్ రెడ్డి ఎప్పుడూ అర్ధరాత్రి కండువాలు కప్పుతారు..అని ఎదేవ చేశారు.రాజ్యంగా పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పై ఏ మాత్రం గౌరవం ఉన్నా ముఖ్యమంత్రి పదవి నుండి రేవంత్ రెడ్డిని తొలగించాలి..
రాజ్యాంగానికి విరుద్ధంగా పార్టీ ఫిరాయింపులు చేస్తు రేవంత్ రెడ్డికాంగ్రెస్ పార్టీని సంద్రంలో కలిపారు.
రాగ ద్వేషాలకు అతీతంగా ప్రమాణం చేసినా ముఖ్యమంత్రి పార్టీ ఫిరాయింపులు చేసిన రేవంత్ రెడ్డి నీ తక్షణమే తొలగించాలి.
రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు.కూతురు వ్యాఖ్యలకు కొండ సురేఖను మంత్రి పదవిని నుండి తొలగించారు.ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేసినరేవంత్ రెడ్డి నైతికంగా పదవిలో కొనసాగే హక్కు లేదు..
కేసీఆర్ ప్రాణాన్ని ఫణంగా పెట్టిన కెసిఆర్ పై రేవంత్ ఆరోపణలు చేస్తు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.
రేవంత్ రెడ్డి కి ఎద్దు తెలియదు.. ఎవుసం తెలియదు..నేను రైతును కాదు..భూముల బ్యారగాన్ని అని రేవంత్ రెడ్డి యే స్వయంగా చెప్పారు.
ఎల్ నినో ప్రభావం నుండి రైతులను ఆడుకునేందుకు కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని తరలించాలి..
నిర్దిష్ట సమయాల్లో విద్యుత్ సరఫరా చేయాలి.
అలాగే దావా వసంత సురేష్ మాట్లాడుతూ..
ఆరు గ్యారంటీల హామీల అమలు లో వైఫల్యం చెందాడు. రేవంత్ రెడ్డి పాలన చేతగాక కేసీఆర్ మీద బురద జల్లు తున్నారు.
రేవంత్ రెడ్డినీ పదవి తీసేవారు లేకున్న కేసీఆర్ అంటే భయం.సోషల్ మీడియా చిన్న పోస్ట్ చేసిన అరెస్టు చేయిస్తున్నారు.కేసీఆర్ కు వెయ్యి ఎకరాలు ఉంది అని చెప్పి అసెంబ్లీ సాక్షిగా 67 ఎకరాలు ఉందన్న.. రేవంత్ రెడ్డి నీది నోరేనా..చావు నోట్లో పెట్టీ తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్.రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తే ప్రజలు నమ్మారు.
ముఖ్యమంత్రి స్థాయి కి తగిన విధంగా మాట్లాడాలి.. అబద్ధపు మాటలు మాట్లాడటం బంధు చెయ్యాలి. పాలన చేతగాకపోతే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.

# భైంసా పట్టణంలో ఆకట్టుకుంటున్న గణపతి మండపం..!

**గోవర్ధనగిరి రూపంలో శ్రీ గణేష్ అలంకరణ**
**భక్తి.. కళాత్మకత.. సృజనాత్మకతల సమ్మేళనంగా ఆకట్టుకుంటున్న మండలి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
భైంసా పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో,అంగరంగవైభవంగాకొనసాగుతున్నాయి . పట్టణంలోని ప్రతి గల్లీలోనూ భక్తి పారవశ్యం వెల్లివిరుస్తుండగా, పలు గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసిన వినూత్న అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అందులో శ్రీ సంత్ రవిదాస్ గణేష్ మండలి, మోచి గల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.
భక్తి, కళాత్మకత, సృజనాత్మకతకు అద్దం పట్టేలా ఈ ఏడాది వినూత్న రీతిలో గోవర్ధనగిరి స్ఫూర్తితో గణేష్ అలంకరణను రూపొందించారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు చిటికెన వేలితో గోవర్ధనగిరిని ఎత్తి గోకుల ప్రజలను, గోవులను కాపాడిన పురాణ ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లుగా మండపాన్ని తీర్చిదిద్దారు. మండపంలోకి అడుగుపెడితే గోకులంలో అడుగుపెట్టిన అనుభూతి కలుగుతోందని భక్తులు అంటున్నారు.
గోవర్ధనగిరిని తలపించేలా ఎత్తైన కొండలు, పచ్చని ప్రకృతి, పశువుల మందలు, ఆవులు, చిన్న చిన్న గుడిసెలు, పురాతన దేవాలయాలు, జలపాతాలు, సెలయేళ్ల అందాలను అద్భుతంగా ప్రతిబింబించేలా మండపాన్ని రూపొందించారు. ప్రకృతి సిద్ధమైన వాతావరణాన్ని తలపించేలా రంగురంగుల లైటింగ్, పూల అలంకరణతో మండపం కనువిందు చేస్తోంది. రాత్రి వేళల్లో ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో మండపం మరింత శోభాయమానంగా కనిపిస్తోంది.
భక్తి, సంప్రదాయం, కళాత్మకతను సమన్వయం చేసిన ఈ అలంకరణ భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు యువత పెద్ద సంఖ్యలో తరలివస్తోంది.
గణేష్ ఉత్సవాల ద్వారా భారతీయ సంస్కృతి, పురాణ వైభవాన్ని నేటి తరం యువతకు, ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక అలంకరణను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కేవలం పూజలకే పరిమితం కాకుండా పురాణాల్లోని ధర్మ సందేశాన్ని, ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.
“భక్తికి సృజనాత్మకత తోడైతే.. ప్రతి పండుగ ఒక మధుర జ్ఞాపకంగా నిలుస్తుంది“ అనే సందేశాన్ని ఈ అలంకరణ ప్రతిబింబిస్తోంది.
మండలి సభ్యులు, యువత, స్థానికుల సహకారంతో అనేక రోజుల శ్రమతో, అంకితభావంతో అలంకరణను పూర్తి చేసినట్లు మండలి అధ్యక్షులు భోజారం తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, తాగునీటి వసతి కల్పించామని పేర్కొన్నారు.



ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
భక్తి భావంతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కళ్లముందు ఆవిష్కరిస్తున్న ఈ ప్రత్యేక మండపాన్ని చూసేందుకు భైంసా పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో ఈ మండపం భైంసా పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.
స్థలం: శ్రీ సంత్ రవిదాస్ గణేష్ మండలి, మోచి గల్లి, భైంసా
అధ్యక్షులు: భోజారం

# ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలి రవాణా శాఖ అధికారుల అవగాహన






ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
మహబూబాబాద్ (సెప్టెంబర్ 19)జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ ఆదేశాల మేరకు బయ్యారం మండలంతో పాటు మహబూబాబాద్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించారు.
రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్ల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు.ఆటో డ్రైవర్లు ప్రమాద హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లు తదితరాలను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద తప్పనిసరిగా వాహనాన్ని నిలిపివేయాలని, గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పుడు మాత్రమే ముందుకు వెళ్లాలని, ఆరెంజ్ సిగ్నల్ వద్ద అప్రమత్తంగా ఉండాలని వివరించారు.
అలాగే రోడ్డు డిజైన్‌ను గమనిస్తూ ప్రమాదకరమైన మూల మలుపులు, కూడళ్లు, ఇరుకైన రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల సమీపంలో వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడింగ్ చేయకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాన్ని నడపాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపరాదని అధికారులు స్పష్టం చేశారు.
అలాగే డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.
ప్రతి ఆటోకు చెల్లుబాటు అయ్యే పర్మిట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని రోడ్డుపైకి తీసుకెళ్లే ముందు బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్, రిఫ్లెక్టర్లు తదితరాలను పరిశీలించుకోవాలని సూచించారు.
ప్రత్యేకంగా రాత్రి వేళల్లో వాహనం కనిపించేలా రిఫ్లెక్టర్లు, లైట్లు సక్రమంగా ఉండాలని, వాహనంలో సాంకేతిక లోపాలు ఉంటే వాటిని సరిచేసిన తర్వాతే రోడ్డుపై నడపాలని అధికారులు సూచించారు.
ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో రోడ్డు మధ్యలో కాకుండా సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తమ భద్రతతో పాటు ప్రయాణికులు, పాదచారులు, ఇతర వాహనదారుల భద్రతను కూడా బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాసీం సాహెబ్, ఏ ఎం వి ఐ వెంకట్ రెడ్డి, ఏ ఎం వి అపాల్గొని ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు.

# అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
ఆలూరు నియోజకవర్గం లో వర్షాభావ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులను ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో కారణంగా ఏర్పడిన కరువును అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ఉచిత విత్తనాలు అందించాలని కోరారు. అదేవిధంగా పత్తికొండ సిఐ జయన్న విశాలాంధ్ర పాత్రికేయుడిపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడి పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి బయటకి గెలిపించిన సంఘటన జరిగినది కావున తక్షణం ఆ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విలేకరుల భద్రతకు చట్ట సవరణలు చేయాలని ఆయన ముఖ్యమంత్రి వివరించారు. సమాజానికి దేశంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను మరియు ఇతర విషయాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పట్టణ ప్రజలకు తెలియజేసే



ఏకైక వార్త వాణి ఏదైనా ఉంది అంటే అది పాత్రికేయ మిత్రులని మీడియా మిత్రులకు తెలియజేస్తూ వారిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది మీడియా పాత్రికేయ మిత్రులకు భద్రత కల్పించాలని ఆయన ముఖ్యమంత్రి కి తెలియజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి తక్షణం పాత్రికేయ మిత్రులకు ఆసరాగా ఉండే విధంగా సహాయపడతామని అదేవిధంగా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేసినట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి కాకా రామకృష్ణ చరవాణి ద్వారా తెలియజేశారు.

# నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ల బాగోతం - కలెక్టర్ కు ఫిర్యాదు. విచారణకు ఆదేశించాలని కాడే పాగు అశోక్ వినతి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
వనపర్తి జిల్లా లో ఆత్మకూరు, అమరచింత, ఖానాపూర్ ప్రాంతాల్లో బీసీ–బి కులానికి చెందిన కురువలు నకిలీ ఎస్సీ సర్టిఫికెట్లు సృష్టించి దళితుల రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారని, వారిపై విచారణ చేపట్టాలని దళిత సీనియర్ జర్నలిస్ట్ కాడే పాగు అశోక్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలో మాదాసి కురువలు లేరని గతంలోనే కలెక్టర్ నివేదిక ఇచ్చారని, ఇప్పుడు అక్రమంగా సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాలు, ఎంబీబీఎస్ సీట్లు పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఆత్మకూరు వైభవ్ షాపు యజమాని బెన్న వెంకట సుధీర్ పిల్లలు ఇద్దరు నకిలీ పత్రాలతో ఎంబీబీఎస్ సీట్లు పొందారని ఫిర్యాదులో ఉంది. కొడుకు బి.మణికంఠ ఉస్మానియా మెడికల్ కాలేజీలో 2018–19లో సీటు పొంది ప్రస్తుతం ప్రాక్టీస్ చేస్తున్నాడు. కూతురు బెన్న రమ్య (రోల్ నెం: 4201103866, ర్యాంక్ 92328) 2020–21లో మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందింది. అలాగే రాగే దైవదీనం కూతురు రాగే సాహితి (రోల్ నెం: 4208030393) 2024–25లో మహేశ్వరం వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ లో చేరిందని పేర్కొన్నారు.
అమరచింత: ఖానాపూర్ గ్రామానికి చెందిన కోట్ల తిరుపతయ్య కుటుంబం బోగస్ సర్టిఫికెట్లతో నలుగురికి MBBS సీట్లు ఇప్పించుకుందని ఆరోపణ. తిరుపతయ్య కూతురు పుష్ప పంచాయతీ సెక్రటరీగా, కొడుకు వంశీ పంచాయతీరాజ్‌–జాజు గా జూరాల ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. వీరి బంధువులైన హర్షిత D/o GK రాములు, ప్రవీణ్ S/o కోట్ల సతీష్, స్రవంతి D/o కుర్వ బోలెమసన్న, సాయి వర్షిత D/o GB శ్రీనివాసులు నలుగురూ మాదిగ సర్టిఫికెట్ పై MBBS సీట్లు పొందారని ఫిర్యాదులో ఉంది.

# నిర్మల్ పోలీస్ & మీ పోలీస్‌వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ముందస్తు దృష్టి.. తెల్లవారుజామున ఘాట్‌లను పరిశీలించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్

**ఘాట్‌ల వద్ద భద్రత, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు కీలక సూచనలు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు తెల్లవారుజామున జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ నిమజ్జన ఘాట్‌లను సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ, నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.
శోభాయాత్రలు సాగే మార్గాల్లో ట్రాఫిక్ సజావుగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ఘాట్‌ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్





తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు, బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
మణుగూరు:అన్నారం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని సీడీపీఓ సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.అలాగే 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం,ఆరోగ్య పరిరక్షణపై తల్లిదండ్రులకు వివరించారు.



06 సంవత్సరాల పిల్లల ఆరోగ్య సమస్యలు,తక్కువ బరువు ఉన్న పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య సూత్రాలు మరియు ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక,మానసిక ఎదుగుదలకు సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భద్రిమ్మ,అంగన్వాడీ టీచర్ సీహెచ్.కళావతి,ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి,జయమ్మ మరియు గోవిందమ్మ,నాగేంద్రమ్మతోపాటుతల్లులు,గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
వేదం పాఠశాల లోకేశ్వరం ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నపిప్రిప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయుల ం తుంగెన నర్సింగ్ రావు కు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వేదం పాఠశాల ప్రిన్సిపాల్ దడిగే రమేష్, కరస్పాండెంట్ దోడొల్ల మల్లేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందడం పట్ల ప్రధానోపాధ్యాయుడిని అభినందిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో వేదం పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని సన్మానిత ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తి కలుగుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# ఇంటింటికి కామూరి కుటుంబం కార్యక్రమాన్ని ప్రారంభించిన కామూరి రమణారెడ్డి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

మార్కాపురం జిల్లా కొమరోలు మండలం నల్లగుంట్ల పంచాయతీ నుంచి ఇంటింటికి కామురి కుటుంబం కార్యక్రమాన్ని కామూరి రమణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ముందుగా అయ్యవారిపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలకరించారు. పది సంవత్సరాలుగా కాముర కుటుంబాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు కామూరి రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరి ఆదరభిమానాలు తమపై ఉండాలని కోరుకుంటున్నామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అంతే కాకుండా మాజీ సీఎం జగనన్న ఆశీస్సులతో పది సంవత్సరాలపాటు తాము పదవులు అనుభవించామని ఎంపీపీ అమూల్య అన్నారు.



జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి అన్నారు. ఆయనను మళ్ళీ సీఎం గా చేసుకోవడమే మనందరి బాధ్యత అని కాముర రమణారెడ్డి అన్నారు. ఈనెల 27వ తేదీన పదవీకాలం ముగిసిన సర్పంచులను ఎంపీటీసీలను ఘనంగా సన్మానిస్తున్నట్లు కామూరి రమణారెడ్డి చెప్పారు.

# డీఎస్పీ చేతుల మీదుగా ప్లంబర్ డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్ ఓపెనింగ్







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
ఈరోజు వెంకంపేటలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ శానిటరీ ట్రేడ్ టెక్నీషియన్ లో మీటింగ్ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో మూడో తారీఖు నాడు దీక్ష ఏడో తారీఖు ముగించిన సందర్భంగా దీక్షకు మద్దతు ఇచ్చిన కల్లూరి రాజుగారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు మీటింగ్ కు ఇద్దరిని ఆహ్వానించడం జరిగింది. మేము పిలవగానే మాకు సహకరించిన డిఎస్పి నాగేంద్ర చారి గారికి మరియు కల్లూరి రాజు గారికి ధన్యవాదాలు తో పాటు మా యొక్క ప్లంబర్ ఐడి కార్డు మరియు డ్రెస్ కోడ్ వాళ్ళిద్దరి చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది మా యొక్క సమస్యల మీద అలాగే మేము మొన్న లేబర్ కార్డు మరియు డబుల్ బెడ్ రూమ్ సహకరిస్తున్న అధికారులకు మా యొక్క ప్లంబర్ ను అర్థం చేసుకున్న కలెక్టర్ గారు ఇల్లు లేని వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు అర్హత కల్పిస్తామని ప్లంబర్ సోదరులకు భరోసా కల్పించారు అలాగే ఇక్కడ ప్లంబర్ సంఘానికి సిరిసిల్ల లో ఎక్కడ గుంట భూమున్న కనిపిస్తామని మరియు కమిషనర్ గారు ప్లంబర్ సోదరులందరికీ మండలాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్లంబర్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్లంబర్ తరపు న ధన్యవాదాలు చెప్పుకుంటూ ఈరోజు అధ్యక్షుల మాకు సహకరించి అధికారులకు మేమూ ఇరోజు కృతజ్ఞత గా మీటింగు నిర్వహించడం జరిగింది అధ్యక్షుని రాజ కుమార్ నమ్మకం పైన ఉంచి ప్లంబర్ మీటింగ్ విజయవంతం చేసుకోవడం జరిగింది ప్లంబర్ సోదరులు నాకున్న సమస్యల పైన ఏడు గ్యారెంటీ ల పైన అలాగే టెక్నీషియన్ గా గుర్తించాల్సింది అని ఆరోజు ఏడు రోజులపాటు నిరసన దీక్ష చేయడం జరిగింది ఇప్పటివరకు అధ్యక్షుడు రాజ్ కుమార్ మరియు దేవరాజు ముకుందం రాజేశం మరియు అజీము మహేందర్ చేతుల మీదుగా ప్లంబర్ సభ్యులకు ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది

## ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
పెద్దాపురం నియోజకవర్గం,సామర్లకోట పట్టణంలోని శనివారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ప్రజల నుంచి స్వయంగా సమస్యలను, అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని గ్రామ, వార్డు స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారితో మమేకమై ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం చొరవ



చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, అందుగుల మణికుమారి,నూనె రామారావు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార్‌స్వామి,యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,కంటే జగదీష్ మోహన్,తాతపూడి వంశీ,బలుసు వాసు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కష్టంతో కాదు ఇష్టం తో చదవాలి .-డాక్టర్ రియాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ .






ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఈరోజు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు తో పాటు అత్యధిక ఫలితాలను కూడా సాధిస్తున్న ఏకైక బాలికల కళాశాలని కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిరోజు హాజరు కావడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని తెలియజేస్తూ అధ్యాపక బృందం ప్రతిరోజు విద్యార్థులకు తరగతులు బోధిస్తూ, ఎంసెట్ క్లాసు బోధిస్తూ ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వారి లెసన్స్ ఐ ఎఫ్ ఎల్ ఫైనల్ ద్వారా బోధిస్తూ వారిని ఒక మంచి మార్గంలో పయనించే విధంగా దిక్సూచి చేస్తున్నారని ఈ సంవత్సరం కూడా ఫలితాల్లో ప్రథమ స్థాయిలో ర్యాంక్ సాధించే విధంగా కృషి చేస్తామని ఆ విధంగా విద్యా ప్రణాళికను రూపొందించుకొని ముందుకెళ్తున్నామని తెలియజేశారు .ఈ సంవత్సరం ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న అనేక సౌకర్యాలు సదుపాయాలు యూనిఫార్మ్స్ కాలేజ్ బ్యాగ్, షూ స్, టెక్స్ట్ బుక్స్, నోట్స్ బుక్స్ తో పాటు భవిష్యత్తులో అల్పాహారం అందించే అవకాశం ఉంది కాబట్టి ఈ అవకాశాలను అందిపుచ్చుకొని బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం ఇప్పటినుంచి కష్టంగా కష్టంతో కాకుండా ఇష్టంతోనే ప్రయత్నం చేసినట్లయితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఇప్పటి యువత సెల్ ఫోన్ సెల్ ఫోన్ మత్తులో పడి విలువైన జ్ఞానాన్ని ఆర్జించే సమయాన్ని వృధా చేసుకుంటున్నారని సెల్ ఫోన్ జ్ఞానం కోసం వినియోగించుకోవాలని, విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగాలి. అపజయం ఎట్టి పర విజయానికి సోపానమని, జీవితంలో ఆటుపోట్లు సహజమని వాటిని ఎదుర్కొని ముందుకెళ్లేవాడే విజేతగా నిలుస్తాడని అదేవిధంగా ఇంటర్మీడియట్ స్థాయి నుంచి మన సాధించాలనుకున్న లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా చదవాలని ఏ జాబ్ అయితే చేయాలని సంకల్పం చేసుకుంటాము ఆ ఉద్యోగం కోసం అవసరమైన విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను సలహాలు సూచనలు ఇచ్చే గురువులను తరచూ కలిసి అవసరమైన జ్ఞానాన్ని పొందాలని సూచించారు.
మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదార్ గౌడు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పొందడమే కాకుండా ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఒక క్రమశిక్షణమైన విద్య విలువలను కలిగి ఉండి విద్యార్థులకు అనునిత్యం అందుబాటులో ఉండటం వల్ల అడ్మిషన్లు కానీ ఫలితాలు కానీ చాలా ఉత్
అతిథిగా విచ్చేసిన డాక్టర్ పొక్కుల సంస్కృతి మాట్లాడుతూ గర్ల్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరూ కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని, దానికోసం ఆడవాళ్ళం మనమేం చేస్తాం అని ఆలోచించకుండా, ఆడవాళ్ళం కాబట్టి ఏదైనా సాధించగలం అనే పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ వివి నాగేందర్ పెండ్లి అశోక్ 11వ వార్డు కౌన్సిలర్ బోడ రవి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చొప్పరి శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు సాదిక్ అలీ, పర్వీన్ బేగం, రవికిరణ్, నవీన్ కుమార్,రియాజ్, స్వాతి, భార్గవి, కిరణ్, స్వరూప, సృజన, పూర్ణిమ,
రవి భాగ్యలక్ష్మి లక్ష్మీ ఉమా అక్షర ప్రభాకర్ నవోదయ వెంకన్న మహమ్మద్ భాష జానీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజంశ్రీ సాధన డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ , పర్యవేక్షణలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఈగల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ జి. దేవుళ్లు, మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, సబ్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి హాజరై విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు.
ఈ సందర్భంగా ఈగల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ జి. దేవుళ్లు మాట్లాడుతూ, డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఈగల్ టీమ్ నిర్వహించే ఐదు రకాల ఆపరేషన్ల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వ్యక్తి మంచిగా ఉంటే కుటుంబం, కుటుంబం మంచిగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీధర్ కుమార్, ఎస్‌ఎసి సమన్వయకర్త డాక్టర్ ఎం. శేషు కుమార్, టీపీవో కె.వి.ఎస్.ఆర్. పవన్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం








ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ బ్రాంచ్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆర్మూర్ బ్రాంచ్ మరియు అశోక్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం పాషపు గురడి రెడ్డి సంఘం లో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ద్వారా గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చి వారి హెల్త్ చెకప్ చేయించుకున్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని. అక్కడికి వచ్చిన ప్రజలు సంతోషం వ్యక్తం పరిచారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు రానున్న రోజులలో ఇంకా నిర్వహించాలని వైద్యులను కోరారు.సర్పంచ్ తిట్ల శ్రీనివాస్ ఇది సద్వినియోగం చేసుకున్నందుకు గాను గ్రామ ప్రజలకు మరియు వైద్యము నిర్వహించిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరానికి ప్రముఖ వైద్యులు హాజరయ్యారు. డాక్టర్ టి. విశాల్ సైకియాట్రిస్ట్ ఐఎంఎ, ప్రెసిడెంట్ డాక్టర్ రమేశ్వర్ న్యూరో సర్జన్ ఐఎంఎ, డాక్టర్ మోహన్ పల్మొనాలజీ,డాక్టర్ జయప్రకాష్ ఎమ్మెస్ జనరల్ సర్జన్, డాక్టర్ లక్ష్మిరెడ్డిఎండి జనరల్ సర్జన్, డాక్టర్ టి జీవన్ రావు ఎమ్మెస్ జనరల్ సర్జన్, డాక్టర్ హరీష్ స్వామి ఈఎన్టి, డాక్టర్ చైతన్య క్యాన్సర్ స్పెషలిస్ట్, డాక్టర్ శైలజ గైనకాలజిస్ట్, డాక్టర్ ఈ రవీంద్రరెడ్డి పీడియాట్రిషన్, డాక్టర్ నవీన్ ఆప్తమాలజీ, డాక్టర్లు పాల్గొన్నారు. మెడిసిన్ సప్లై చేసినవారు గ్యావిన్ ఫార్మా(సిహెచ్ మధు అండ్ టీం) ల్యాబ్ టెక్నీషియన్ తపాదియ డయాగ్నొస్టిక్ ఆర్టీసీ క్రాస్ రోడ్ హైదరాబాద్ డాక్టర్ రాజేశం తపాదియా హైటీం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక డాక్టర్ కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అశోక్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అశ్విన్ రెడ్డి గారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిట్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ నేరెళ్ల చిన్న రాజేశ్వర్, వార్డు మెంబర్ బుట్టి మధు, ఆర్మూర్ మోహన్, తిట్ల విజయ్, తిట్ల సంతోష్, బుట్టి మహిపాల్, బబ్బురి శ్రీను, బుట్టి మౌనిక, చెట్టిమెల భువన శ్రీ, తిట్ల హరిప్రియ, బుట్టి నర్సుబాయ్, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాటేగాం కొరడి కర్ర గణనాథుడిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులుశ్రీ జి. విఠల్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:
భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో కొలువుదీరిన శ్రీ కొరడి కర్ర గణనాథుడిని మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. గణపతి ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మాణంతో పాటు నది వద్ద మెట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు



మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మాల ఆనంద్‌ను చంపుతామని బెదిరించిన వారిని అరెస్ట్ చేయాలి. -తుల్లిబిల్లి అశోక్ బాబు








ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరికి చెందిన ముత్తుకూరు ఆనంద్‌ను కులం పేరుతో దుర్భాషలాడుతూ, చంపుతామని బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు డిమాండ్ చేశారు.

ఆనంద్‌పై గత కొంతకాలంగా ఎస్సీ మాలలు ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేయకూడదని, మాల వ్యక్తి పిలిస్తే తాము హాజరు కావాల్సిన అవసరం లేదని, మాల వ్యక్తి పని చూపించినా చేయకూడదని అంటూ కులం పేరుతో దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి కొండా పురుషోత్తం, తేజ, హేమాంజని, మేఘనాథ్ తదితరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితుడు ఆనంద్‌కు మాల ఉద్యోగుల సంఘం అండగా నిలిచింది. తుల్లిబిల్లి అశోక్ బాబు బాధితుడిని పరామర్శించి, ఆలూరు సీఐతో పాటు చిప్పగిరి ఎస్ఐతో మాట్లాడారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుడికి రక్షణ కల్పిస్తామని పోలీసులు హామీ ఇచ్చారని అశోక్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా దళితులపై దాడులు, కుల వివక్ష, బెదిరింపులను సహించేది లేదని మాల సంఘాల నాయకులు హెచ్చరించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాల జేఏసీ ఉపాధ్యక్షులు గుడిసె మహానంది, జై భీమ్‌రావు పార్టీ నాయకులు కేవీ కృష్ణారావు, మాల నాయకులు క్రాంతికుమార్, బ్రహ్మయ్య, భరత్, రంజిత్ తదితరులతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మార్కాపురం జాయింట్ కలెక్టర్ ను కలిసిన బీజేపీ బృందం.పీవీ కృష్ణారావు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

మార్కాపురం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు ఐఏఎస్ ని వారి కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో కలిశారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించాలని కోరారు. చదువుకుని ఉద్యోగాలు లేక యువత ఇబ్బంది పడుతోందని విన్నవించారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి వీలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. పరిశ్రమలు వస్తేనే జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ చదువుకున్న నిరుద్యోగ యువత వివరాలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాలు ఇస్తే పరిశీలిస్తామన్నారు. అర్హులైన యువతకు తప్పక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు.

అనంతరం కొత్తగా ఏర్పడిన మార్కాపురం భారతీయ జనతా యువమోర్చా కమిటీని జాయింట్ కలెక్టర్ కి పరిచయం చేశారు. కొత్త కమిటీ సభ్యులను జేసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మల్లెల, గౌన్స్ ఎక్కలి, కమల్ గుప్తా, జీవీ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు పలువురు బీజేపీ నాయకులు కూడా ఉన్నారు. బీజేవైఎం జిల్లా కమిటీ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యువత సమస్యలపై తాము పోరాడుతామని వారు తెలిపారు.

జిల్లా యువత అభివృద్ధికి, ఉపాధి కల్పనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. యువతకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి అందరూ కలిసి పని చేయాలని నిర్ణయించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన మోక్ష కర్ర గణపతిని మాజీ శాసనసభ్యులు . విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామస్థులు, గౌరవ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి సన్నిధిలో గణనాథుని ఆశీస్సులు తీసుకొని . గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో నెలకొన్న భక్తి వాతావరణాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి మాజీ ఎంపీపీ లలిత. భోజన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఆసమ్ మాధవ్ గైక్వాడ్ సాయినాథ్ అబ్దుల్లాపూర్ గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తీదేడులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-కార్డుల పంపిణీని ప్రారంభించిన సర్పంచ్ ఉలపాల స్వప్న శేఖర్ రెడ్డి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:9

ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం తీదేడు గ్రామపంచాయతీలో ఘనంగా ప్రారంభమైంది బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ ఉలపాల స్వప్న శేఖర్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి బుసిపాక యాదయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాధగోని కృష్ణ గౌడ్, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, సివర్ల పర్వతాలు యాదవ్, రేషన్ డీలర్లు బొడ్డు యాదగిరి, ముద్దం వెంకటయ్య, గ్రామస్తులు మద్రు రామారావు, సిమర్ల శీను



యాదవ్, సిమర్ల రాములు, వలమోని వెంకటయ్య, పంబాల చంద్రయ్య, మహిళలు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడుగు కాదు...ప్రతి రోజూ ఒక అభివృద్ధి కార్యక్రమం,తాడిగడప మున్సిపాలిటీలో కోటి రూపాయల నిధులతో నిర్మించిన రహదారి మరియు డ్రైనేజీని ప్రారంభించిన పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ...





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పెనమలూరు ఎమ్మెల్యే లిశ్రీ బోడే ప్రసాద్ తెలిపారు.

తాడిగడప మున్సిపాలిటీ,కానూరు తులసీనగర్ ప్రధాన రహదారిని టీచర్స్ కాలనీ ప్రధాన రహదారితో అనుసంధానం చేస్తూ,మన కళ్యాణ మండపం నుంచి సనత్‌నగర్ వరకు సుమారు లిరూ.1 కోటి వ్యయంతో సిమెంట్ రోడ్డు,ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థతో నిర్మించిన రహదారిని,ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ...

గతంలో మన కళ్యాణ మండపం రోడ్డును ప్రారంభించామని,ఇప్పుడు తులసీనగర్ ప్రధాన రహదారి పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

గత రెండున్నరేళ్లలో తాడిగడప మున్సిపాలిటీలో సుమారు రూ.7080 కోట్లతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాం,అభివృద్ధి అంటే ఒకరోజు కార్యక్రమం కాదు,ఇకపై కూడా ప్రతిరోజూ ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్తాం అని తెలిపారు.

మున్సిపాలిటీలో మట్టి రోడ్లు,అధ్వాన్నంగా ఉన్న రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు సుమారు రూ.50 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు.

అలాగే కృష్ణా నది నుంచి తాడిగడప మున్సిపాలిటీలోని నాలుగు గ్రామాలకు మంచినీటిని అందించే భారీ ప్రాజెక్టుకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు,భవిష్యత్తులో బోర్‌వెల్స్‌పై ఆధారపడకుండా ప్రజలకు

శాశ్వత మంచినీటి పరిష్కారం కల్పించడమే లక్ష్యమన్నారు.డ్రైనేజీ,స్టార్మ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అవసరమైన చోట అవుట్‌ఫాల్ కనెక్టివిటీ,ప్రధాన డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

నా దగ్గరకు ప్రజలు వస్తే వెంటనే పని జరిగిపోవాలని కోరుకుంటారు,కానీ నా దగ్గర మంత్రదండం లేదు...అక్షయపాత్ర లేదు,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులను తీసుకురావడానికి నా శక్తిమేరకు ప్రయత్నించే బాధ్యత మాత్రం నాది,ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతాను అని బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.

రోడ్లు,డ్రైనేజీ,మంచినీరు,మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర మౌలిక వసతుల రంగాల్లో రాబోయే రోజుల్లో మరింత భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన మాటే లక్ష్యం...

అభివృద్ధి పనులే బోడే ప్రసాద్ బాటఈ కార్యక్రమంలో తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామికూటమినాయకులు,కార్యకర్తలు, అధికారలు,తదితరులు పాల్గొన్నారు...

## మైనారిటీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం.డాక్టర్ షేక్ మహబూబ్ వలి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి విమర్శించారు.

ఆయన మాట్లాడుతూ:

1. దుల్హన్ పథకం: మైనారిటీ పేద అమ్మాయిల వివాహానికి 2014లో టీడీపీ ప్రభుత్వం రూ.50,000 ఇచ్చేది. 2019లో వైసీపీ ప్రభుత్వం దీన్ని వైఎస్సార్ షాదీ తోఫా పేరుతో కొంతకాలం ఇచ్చి ఆపేసింది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు.
2. వడ్డీ లేని రుణాలు: విద్య, ఉపాధి, వ్యాపారం, స్వయం ఉపాధి కోసం మైనారిటీలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది.
3. బడ్జెట్ మోసం: బడ్జెట్లో మైనారిటీలకు పెద్ద మొత్తం కేటాయించినట్లు చెప్పుకోవడం తప్ప, వాస్తవంగా ఆ నిధులను ఖర్చు చేయడం లేదు.
4. 50 ఏళ్లకే పెన్షన్ హామీ: 50 ఏళ్లకే అర్హులైన మైనారిటీలకు పెన్షన్ ఇస్తామన్న హామీని అమలు చేయలేదు. 2005 సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ప్రాంతీయ పార్టీలన్నీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఉన్న మైనారిటీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు మైనారిటీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లేదు.

కాబట్టి 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే




నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, రానున్న స్థానిక ఎన్నికల్లో మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ మన బాధ్యత.. పోషణే మన లక్ష్యం

## కంభం ఏబీఎమ్ పాలెం కోడ్73లో 9వ జాతీయ పోషణ్ మాసం కార్యక్రమం ప్రారంభం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

కంభం: భారత ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషణ్ మాసం2026 కార్యక్రమం కంభం ఏబీఎమ్ పాలెం కోడ్73 అంగన్వాడీ కేంద్రంలో ప్రారంభమైంది. బెస్తవారిపేట సెక్టార్ సీడీపీఓ నేతృత్వంలో సూపర్‌వైజర్ గాలెమ్మ ఆధ్వర్యంలో “మన అంగన్వాడీమన బాధ్యత, హమారీ అంగన్వాడీహమారీ జిమ్మేదారి” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను పోషణ, ఆరోగ్యం, బాల్య విద్యకు కేంద్ర బిందువులుగా తీర్చిదిద్దడమే ఈ ఏడాది పోషణ్ మాసం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. దేశంలోని సుమారు 14 లక్షల అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి, వాటిని గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి వారణాసిలో ప్రారంభించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యం, బాల్య విద్యపై అవగాహన కల్పించడంతో పాటు సమాజ భాగస్వామ్యాన్ని పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జస్వంతి, చిన్నారులు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం
## ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలి

**సమిష్టి కృషితో స్వచ్ఛ చీరాల సాధ్యం: ఎమ్మెల్యే మాలకొండయ్య**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాలలోని చిన్నపిల్లల పార్క్‌లో శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. ఇళ్లు, వీధులు, పార్కుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా కృషి చేస్తే స్వచ్ఛ చీరాలను



సాధించవచ్చని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు.

# ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా జరుబుల శ్రావణి ఎంపిక
## 2026-27 విద్యా సంవత్సరానికి బాధ్యతలు చేపట్టనున్న వేటపాలెం పీఈటీ





**-సత్కరించిన ప్రధానోపాధ్యాయిని -- హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

2026-27 విద్యా సంవత్సరానికి బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జిల్లా కార్యదర్శిగా వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న జరుబుల శ్రావణి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి. శ్రీనివాస్ సింగ్ శుక్రవారం ధ్రువీకరించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని దేవరకొండ సరోజిని శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని శ్రావణిని ఘనంగా సత్కరించి అభినందించారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కె. సోమశేఖర్, పీడీ జె. దేవబిక్షం, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు జరుబుల శ్రావణి ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె పదవీకాలంలో జిల్లా స్థాయిలో క్రీడా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు--ప్రభుత్వానికి వారధిగా తెలుగుయువత రావిపాటి సాయి కృష్ణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో తెలుగుయువత వారధిగా క్రియాశీలకంగా పనిచేయాలని కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. తెలుగుదేశం పార్టీ యువ విభాగం ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుంటూరు జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణను ఆయన అభినందించారు.

తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలను ప్రజలకు చేరువ చేయడంలో రావిపాటి సాయి కృష్ణ అందించిన సేవలను గుర్తిస్తూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పంపిన పార్టీ గుర్తుతో కూడిన జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా సాయి కృష్ణకు అందజేశారు.

ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ ఆలోచనతో రూపొందించిన మై టీడీపీ అనువర్తనం ద్వారా అందుతున్న తక్షణ సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సేవలకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న సేవలను అనువర్తనంలో నమోదు చేయడం ద్వారా వారి పనితీరుపై పార్టీ అధిష్టానానికి సమాచారం చేరుతుందని తెలిపారు. దీనివల్ల నాయకులు, కార్యకర్తల



పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు పరిచయం చేయడంతో పాటు పార్టీ శ్రేణులను కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమన్నారు. తన సేవలను గుర్తించి నారా లోకేష్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక పంపడం మరింత ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేయడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చిందని సాయి కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు

# పోషకాహారంతోనే రక్తహీనతకు చెక్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

వేటపాలెం మండలం, దేశాయిపేట సెక్టార్‌లోని నీలకంఠపురం అంగన్‌వాడీ కేంద్రం వద్ద పోషణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సూపర్‌వైజర్ ఎస్. లీలావతి పాల్గొని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సమతుల ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.

రక్తహీనతను నివారించేందుకు అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు, మినరల్స్, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. గర్భిణుల నుంచి ఆరేళ్లలోపు పిల్లల వరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలోని పోషణ వాటికలో ఆకుకూరలు, మునగ, కరివేపాకు, వంకాయ, చిక్కుడు తదితర కూరగాయలను పెంచుతూ, వాటిని చిన్నారుల పోషకాహారంలో వినియోగిస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# గో సంఘంలో వేమూరి ట్రస్ట్ సేవలు అభినందనీయం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

చింతకుంటపాలెంలోని గో సంరక్షణ కేంద్రంలో వేమూరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రూ.10 వేల విలువైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, దాణాను ఆవులకు మేతగా అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ వేమూరి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు, పేదలకు సేవలతో పాటు గో సంరక్షణకు కూడా సహకరిస్తున్నట్లు రమేష్ తెలిపారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ చింతకుంటపాలెం గో సంరక్షణ కేంద్రంలో సుమారు 200 ఆవులను పోషించడం అభినందనీయమన్నారు. అయితే కేంద్రం పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. చందమామ బాబు మాట్లాడుతూ మూగజీవాలకు ఆహారం అందించడం మాధవ సేవతో



సమానమన్నారు.గో సంఘం ప్రధాన కార్యదర్శి పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ తటవర్తి వంశీకులు 59 ఎకరాలను గో సంఘానికి కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో గుడివాడ ప్రసాద్, ఓలేటి చంద్రశేఖర్, మాగంటి రమణ, వేమూరి రత్నగిరి, మాటూరి రాజేష్, అన్నం బాబురావు, లంకిశెట్టి దీపక్, పెన్నేరు దేవాన్ష్ తదితరులు పాల్గొన్నారు.

# 'గుడ్ బాయ్స్' మోషన్ పోస్టర్ రిలీజ్.. క్రేజీ గ్యాంగ్‌కు లీడ్‌గా వెన్నెల కిశోర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

ప్రముఖ కమెడియన్, నటుడు వెన్నెల కిశోర్ పుట్టినరోజు సందర్భంగా 'గుడ్ బాయ్స్' మేకర్స్ .. ఈ సినిమా ఎంటర్‌టైనింగ్ మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేశారు. రాఘవ్ కథను అందిస్తూ డైరెక్ట్ చేస్తోన్న ఈ సినిమాను సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ చూస్తుంటే 'గుడ్ బాయ్స్' సినిమా ఫుల్ కామెడీ, కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు, ఊహించని అడ్వెంచర్లతో ప్రేక్షకులను మెప్పించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెన్నెల కిశోర్ ఓ క్రేజీ గ్యాంగ్‌ను లీడ్ చేస్తూ తనదైన కామెడీతో అలరించనున్నారు.

ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదలైన 'కజిన్స్ ఆర్ కమింగ్' ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. సినిమాలోని ప్రధాన నటీనటులతో రూపొందించిన ఈ వీడియోలోని ఫన్నీ సన్నివేశాలు, విభిన్నమైన క్యారెక్టర్లు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు విడుదలైన మోషన్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇందులో మొత్తం గ్యాంగ్‌ను స్టైలిష్‌గా, ఫుల్ గందరగోళంగా ఉన్న సెటప్‌లో పరిచయం చేశారు. 'వీళ్లు హీరోలు కాదు.. అసలు హీరోలకు దగ్గరగా కూడా రారు. కానీ విలన్లను ఎదుర్కొనేంత పిచ్చి ఉన్నవాళ్లు మాత్రం వీళ్లే' అనే ట్యాగ్‌లైన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఒక్క లైన్‌తోనే సినిమా ఎంత ఫన్‌ఫుల్‌గా, వెరైటీగా ఉండబోతుందో అర్థమవుతోంది.

టాలవుడ్‌లో తన కామెడీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెన్నెల కిశోర్ మరోసారి తనదైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో



ఆకట్టుకుంటున్నారు. మోషన్ పోస్టర్‌లో ఆయన చుట్టూనే మొత్తం సందడి, గందరగోళం కనిపిస్తోంది. దీన్ని బట్టి ఆయన పాత్ర నవ్వులు పంచడంతో పాటు, అందరికీ నచ్చేలా, ఎప్పుడు ఏం చేస్తాడో ఊహించలేని విధంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. వెన్నెల కిశోర్‌తో పాటు మంచి టాలెంట్ ఉన్న నటీనటుల బృందం ఉండటంతో 'గుడ్ బాయ్స్' ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అలరించేందుకు సిద్ధమవుతోంది. ఊహించని స్టైల్లో ఉండే కామెడీ, గందరగోళం కలగలిసి ఈ సినిమా ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించనుంది.

ఈ సినిమాలో వెన్నెల కిశోర్, శృతి సోధి, రవి రాజా, వివా హర్ష, వామ్సీ గౌడ్, గుండు సుదర్శన్, జోషి జోష్ క్రియేషన్స్, హైపర్ ఆది, రఘుబాబు, కిరణ్ మాచా, ఢీ పండు, రమణ భార్గవ్, అశ్విని అయ్యలూరు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎనర్జిటిక్ మోషన్ పోస్టర్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని పెంచింది. పోస్టర్‌లోని వెరైటీ లుక్, కలర్‌ఫుల్ ప్రజెంటేషన్, ఎంటర్‌టైనింగ్ కాన్సెప్ట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో 'గుడ్ బాయ్స్' సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

రాఘవ్ కథను అందించి దర్శకత్వం వహిస్తోన్న 'గుడ్ బాయ్స్'.. నవ్వులు, స్నేహం, ఫుల్ కామెడీతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించే కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు గౌతమ్ గోవిందరాజన్ సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీచరణ్ పాకాల సంగీత దర్శకుడిగా, సీనియర్ ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల నిర్మిస్తున్న ఈ సినిమాకు అర్జున్ రాజా దాసరాజు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వెన్నెల కిశోర్‌లోని పూర్తి కామెడీ యాంగిల్‌ను, ఆయన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రేక్షకులకు అందించేలా 'గుడ్ బాయ్స్' ఫుల్ ఫన్‌తో కూడిన ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.

నటీనటులు:
వెన్నెల కిషోర్, శృతి సోధి, రవి రాజా, వైవా హర్ష, వామ్సీ గౌడ్, గుండు సుదర్శన్, జోషి జోష్ క్రియేషన్స్, హైపర్ ఆది, రఘుబాబు, కిరణ్ మచ్చ, ఢీ పండు, రమణ భార్గవ్, అశ్విని అయలూరు తదితరులు

సాంకేతిక వర్గం:
రచన, దర్శకత్వం: రాఘవ్
నిర్మాతలు: సూర్య గుణ్ణం, వివేక్ ఇనంపూడి, నవ్య శశాంక్ కనకమేడల
కో ప్రొడ్యూసర్: అర్జున్ రాజా దాసరాజు
సినిమాటోగ్రఫీ: గౌతమ్ గోవింద్రాజన్
సంగీతం: శ?రీచరణ్ పాకాల
ఎడిటర్: మార్తాండ్ కె.వెంకటేశ్
పి.ఆర్.ఒ: వంశీ కాకా
మార్కెటింగ్: హౌస్‌ఫుల్ మీడియా

# మహిళా క్రికెట్ ప్రతిభకు వేదికగా విమెన్ ఏపీఎల్ -- తొలి మ్యాచ్‌కు టాస్ వేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

మంగళగిరిలో మహిళల ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (విమెన్ ఏపీఎల్) టీ20 క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో మొత్తం 13 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. తొలి మ్యాచ్‌కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ మహిళా క్రికెటర్ల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చేపట్టిన విమెన్ ఏపీఎల్ అభినందనీయమన్నారు. పురుషుల క్రికెట్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ టోర్నీని రూపకల్పన చేశారని, క్రీడాకారిణులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు.

టోర్నీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రేక్షకులకు అద్భుతమైన క్రీడానుభూతిని అందించేలా అన్ని మ్యాచ్‌లను డే అండ్ నైట్ విధానంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్నారని చెప్పారు.

మహిళలను క్రీడల్లో మరింతగా ప్రోత్సహించడం, మహిళా సాధికారతను బలోపేతం చేయడమే విమెన్ ఏపీఎల్ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న మహిళా క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్రానికి, దేశానికి మంచి క్రీడాకారిణులను అందించడంలో ఈ లీగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

అలాగే మంగళగిరి ఏసీఏ క్రికెట్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన సహకారంతో స్టేడియం ఆధునికీకరణ, ఫ్లడ్‌లైట్లు, ప్రేక్షకుల సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యాయని, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి టోర్నీల నిర్వహణకు మంగళగిరి ప్రధాన వేదికగా ఎదుగుతోందన్నారు.

# చెత్త రహిత ఉప్పుటూరే లక్ష్యం.. స్వచ్ఛతపై అధికారుల పిలుపు!
## డెంగ్యూ, మలేరియాకు చెక్ పెట్టేందుకు ప్రతి ఇంటా పరిశుభ్రత పాటించాలి

**తడి--పొడి చెత్త వేరు చేయాలి.. ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఉప్పుటూరు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, వ్యాధుల రహితంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లోపిస్తే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి



గ్రామ పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఇళ్లలో ఉత్పత్తయ్యే తడి, పొడి చెత్తను విడివిడిగా భద్రపరిచి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించాలని, రోడ్లు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయరాదన్నారు.

ఇళ్ల పరిసరాలు, డాబాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూలకుండీల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టాలని సూచించారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను పూర్తిగా నివారించి బట్ట సంచులను ఉపయోగించాలని కోరారు. కాచి చల్లార్చిన నీటిని తాగడంతో పాటు తాగునీటి పాత్రలకు మూతలు పెట్టుకోవాలని, భోజనానికి ముందు, బహిర్భూమి నుంచి వచ్చిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. బహిరంగ మల, మూత్ర విసర్జనను పూర్తిగా నివారించాలని తెలిపారు.

అనంతరం గ్రామస్తులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది రామారావు, వెంకటేష్, పోతురాజు, రత్నకుమారి, పద్మావతి, సత్య, స్వచ్ఛంద సేవకురాలు కె. నాగరాజా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచే పరిశుభ్రత మొదలవ్వాలి జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:

పరిశుభ్రత అనేది మన జీవితంలో ఒక ప్రధాన భాగం కావాలని , స్వచ్ఛత అనేది దైవత్వంతో సమానమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరి భాధ్యత అని అయన అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీనివాసరావుతోటలో పరిసరాల పరిశుభ్రతపై స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ పాపారావు ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. తడి చెత్త , పొడి చెత్త , శానిటరీ వేస్ట్ , ఈ వేస్ట్ లపై ప్రజలకు , విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఇంటి నుంచే మొదలవ్వాలన్నారు. మన ఇల్లు బాగుంటే మన వీధి బాగుంటుంది, తద్వారా మన ఊరు బాగుంటుంది దీంతో మన రాష్ట్రమే పరిశుభ్రంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వసూలు చేశారు కానీ పరిసరాలను శుభ్రం మాత్రం చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ కోసం నిరంతరం శ్రమిస్తుందని కొనియాడారు. తమ ఆరోగ్యాన్ని , ప్రాణాలను




ఫణంగా పెట్టి సమాజంలోని చెత్తను తొలగించే పారిశుధ్య కార్మికులకు యావత్ ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. పరిశుభ్ర గుంటూరు సాధనే లక్ష్యంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని ఆళ్ళ హరి అన్నారు. తొలుత విద్యార్థులతో , ప్రజలతో స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షులు చింతకాయల వెంకట సాయి , బీజేపీ సీనియర్ నాయకులు అప్పిశెట్టి రంగా , సచివాలయం సిబ్బంది మల్లేశ్వరి , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం: పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 45 రోజుల గడువు

-జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో త్రిసభ్య కమిటీల ఏర్పాటు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
తెలంగాణ నేలకు వెలుగులు పంచేందుకు భూమి పొరల్లోకి దిగి, తమ చెమటను నల్ల బంగారంగా మారుస్తున్న సింగరేణి కార్మికుల సేవలు వెలకట్టలేనివని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,
దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో జారీ చేసిన జి. ఓ. నె. 76, పరిగణనలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

**45 రోజుల్లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం**

సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గౌరవ హైకోర్టు ఆదేశాలకు లోబడి 45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు.
దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా అవకతవకలు లేదా నిబంధనలకు సంబంధించిన అంశాలు గుర్తిస్తే, అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం వాటిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. దశాబ్దాలుగా సింగరేణి ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# కెంట్ యూనివర్సిటీతో ఓయూ విద్యా, పరిశోధన భాగస్వామ్యంపై చర్చలు..

## అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడమే లక్ష్యం: వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం..



ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కెంట్ మధ్య విద్యా, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారానికి అవకాశాలను అన్వేషిస్తూ శుక్రవారం సమావేశం జరిగింది. కెంట్ బిజినెస్ స్కూల్ (కేబిఎస్) డీన్ ప్రొఫెసర్ విక్కీ నైట్, ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, ఇరు విశ్వవిద్యాలయాల స్థాయిలో విస్తృత సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇరు సంస్థల మధ్య అధ్యాపకుల పరస్పర అనుసంధానం (ఫ్యాకల్టీ మ్యాచింగ్) చేపట్టడం ద్వారా అర్థవంతమైన విద్యా భాగస్వామ్యాలను అభివృద్ధి చేయాలని వీసీ ప్రొఫెసర్ కుమార్ ఆకాంక్షించారు. ప్రతిపాదిత సహకారాన్ని కార్యరూపంలోకి తీసుకెళ్లేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ టు వీసీ ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్, ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వి. జహంగీర్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ డీన్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, రూసా నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాసులు సి. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మరింత ఆకర్షనీయమైన రంగుల్లో యూనిఫాం వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే ప్రణాళికముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షనీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు



అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని సీఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్ ,సీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొత్తమాసు శ్రీనివాస్, కొత్తమాసు కృష్ణమూర్తి, కొత్తమాసు సాయిబాబు హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు భజనలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు బచ్చు సతీష్, బచ్చు వెంకన్న, సముద్రాల అరవింద్, పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# బొప్పాయి సాగుపై అన్నదాత ఆసక్తి40 నుంచి 90 శాతం వరకు రాయితీలుఉద్యాన పంటలకు ప్రభుత్వం సహకారం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:
రాష్ట్రంలో బొప్పాయి సాగు వైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, మార్కెటింగ్ సదుపాయాలు రైతులను ఆకర్షిస్తున్నాయి. తక్కువ కాలంలో దిగుబడి రావడం, మార్కెట్లో డిమాండ్ ఉండడం, ఉద్యానశాఖ ద్వారా వివిధ రకాల ప్రోత్సా హకాలు లభిస్తుండడంతో రైతులు ఈ పంట వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 3,862 మంది రైతులు 7,609 ఎకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నట్లు ఉద్యానశాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాల వారీగా చూస్తే సంగారెడ్డి మొదటి స్థానంలో, రంగారెడ్డి రెండో స్థానంలో ఉన్నాయి.

తక్కువ కాలంలో అధిక దిగుబడి

బొప్పాయి పంటకు మార్కెట్లో ఏడాది పొడవునా డిమాండ్ ఉండడం, తక్కువ వ్యవ ధిలో దిగుబడికి రావడం వంటి కారణాలతో
రైతులు ఈ పంటపై దృష్టి సారిస్తున్నారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లోసా గుచేస్తే మంచి దిగుబడులు పొందే అవకాశం ఉండడంతో సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా కొందరు రైతులు బొప్పాయిని ఎంచుకుంటున్నారు. హైదరాబాద్ నగరానికి సమీపంలోని జిల్లాల్లో పండ్లకు భారీ వినియోగ మార్కెట్ ఉండడం కూడా బొప్పాయి సాగుకు కలిసి వస్తున్నది. సం గారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉండడానికి మార్కెట్ సమీపం, రవాణా సౌకర్యాలు కూడా ఒక కారణంగా చెబుతున్నారు.

రాయితీలతో ప్రోత్సాహం

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందు కు ప్రభుత్వం వివిధ పథకాల కింద రైతులకు రాయితీలు అందిస్తున్నది. 40శాతం నుంచి గరిష్ఠంగా 90 శాతం వరకు రాయితీలు అం దుబాటులో ఉండడంతో రైతులపై ప్రారంభ పెట్టుబడి భారం కొంత తగ్గే అవకాశం ఉన్నది.



పంట సాగుకు అవసరమైన అంశాల్లో పథకాల నిబంధనలకు అనుగు ణంగా రైతులకు సహాయం అందుతున్నది. రాయితీలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నాణ్యమైన మొక్కలు, శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలని అధికారులు సూ చిస్తున్నారు. బొప్పాయి సాగులో నీటి యా జమాన్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నియంత్రణ కీలకంగా ఉంటాయని చెబు తున్నారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే బొప్పాయిలో తక్కువ వ్యవధిలో దిగుబడులు పొందే అవకాశం ఉండడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. అయితే నేల స్వభావం, నీటి లభ్యత, నాణ్యమైన నాట్ల సామగ్రి, తెగుళ్ల నియంత్రణ, మార్కెట్ ధరలు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికతో సాగు చేయాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు. అంతేకాదు బొప్పాయి మొక్కలు, ఎరువులు, మల్చింగ్, వ్యవసాయ బావులు, కుంటలు, బిందు సేద్యం, తుంపర సేద్యం మొదలైన వివిధ రకాల వనరులను అందజేస్తున్నారు. బ్యాంకులు నిర్ణీత యూనిట్ ధర ప్రకారం బొప్పాయి రైతులకు అందజేస్తున్నాయి.

మార్కెట్ సదుపాయాలు

బొప్పాయి, ఇతర పండ్లు, కూరగాయల మా ర్కెటింగ్కు వరంగల్, ఖమ్మం, గడ్డిఅన్నా రం ప్రాంతాల్లో మార్కెట్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పంటను కోత అనంతరం సమీప మార్కెట్లకు తరలించేం దుకు రవాణా, నిల్వ, విక్రయ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. మార్కెట్ సదుపాయాలు అందుబా టులో ఉండటం వల్ల రైతులు పంటను విక్రయించేందుకు ప్రత్యామ్నాయ కేంద్రాలను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఉత్పత్తి పెరిగే కొద్దీ మార్కెటింగ్ వ్యవస్థ కూడా సమర్థంగా పనిచేసేలా చర్యలు తీ సుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే బొప్పాయి దిగుబడి 202526లో 1,68,570 మెట్రిక్ టన్నులలో వస్తుందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 32 జి ల్లాల్లోని 3,862 మంది రైతులు 7,609 ఎక రాల్లో బొప్పాయి సాగు చేస్తున్నారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో 870 మంది రైతులు 1,658 ఎకరాలు, రంగారెడ్డిలో 696 మంది
రైతులు 1,180 ఎకరాలు, ఖమ్మంలో 500 మంది రైతులు 1,124 ఎకరాలు, నాగర్ కర్నూల్లో 166 మంది రైతులు 387 ఎక రాల్లో సాగు చేస్తున్నారు..” అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ప్రొడక్ట్ ఎక్స్పో ర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ రాష్ట్రంలో తాజా పండ్లు, కూరగాయల సాగును ప్రోత్సహిం చేందుకు ఆర్థిక సహాయ (ఎఫ్ఎస్) పథకం అమలు చేస్తున్నది. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడం, రైతులను అధిక విలువ కలిగిన పంటల వైపు ప్రోత్సహించడం ఈ కార్యక్ర మం లక్ష్యంగా ఉన్నది. బొప్పాయి వంటి పంటలకు అందుతున్న ప్రోత్సాహకాలతో సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశము న్నది. పంటల ఎంపిక నుంచి సాగు, కోత, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తే బొప్పాయి సాగు మరింత విస్తరించే అవకాశం ఉన్నద ని ఉద్యాన రంగ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మార్కెట్ ధరల్లో హెచ్చుతగ్గుల ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందుగానే విక్రయ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచిస్తున్నారు. బొప్పాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నప్పటికీ, రైతులకు స్థిరమైన ఆదాయం లభించాలంటే నాణ్యమైన మొక్కల సరఫరా, తెగుళ్ల నియంత్రణ, శా స్త్రీయ సాగు పద్ధతులు, పంట అనంతర నిర్వ హణ, మార్కెటింగ్ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి.

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత



అమరావతి, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 19:
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ--ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**513 మండలాల్లో కరువు ఛాయలు**

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు. కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.

**ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం**

ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఏపీఎంఐపీ) కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను ‘మన మిత్ర’ వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు**

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి..

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,
సెప్టెంబర్ 19: రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులతో వర్షాల నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.
వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే



వేగంగా స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.
తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమాచారం ప్రకారం, భారీ వర్షాల నేపథ్యంలో రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్,మేడ్చల్--మల్కాజిగిరి నాగర్‌కర్నూల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు/ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వరకు ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,19.

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ముందుగా గొల్ల కొమరయ్య కాలనీ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గణ నాధుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జై నగర్, అణం కాలనీ, జై ప్రకాష్ నగర్, పార్థి వాడ, అమ్ముగూడ, న్యూ బోయిగూడ, సున్నం బట్టి, బన్సీలాల్ పేట లోని దీజీ= నగర్, బండ మైసమ్మ నగర్, ఐ క్లాస్, వివేకానంద కమిటీ హాల్, మెట్ల బావి తదితర ప్రాంతాల్లోని పలు మండపాలలోని గణ నాధులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవాల నిర్వాహకులు



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, కొత్తూరు వెంకట్, వెంకటరమణ, అరుణ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నెరేటి రవి, వినోద్, లక్ష్మీపతి, ప్రేమ్, శ్రీనివాస్, కుమార్ యాదవ్, అబ్బాస్, నాగభూషణం తదితరులు ఉన్నారు.

## గణపతి మండపాన్ని సందర్శించిన దిల్ రాజు





హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్, 19.

సికింద్రాబాద్ మోండా మార్కెట్ లోని టకార బస్తీ లో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ కుటుంబం ఏర్పాటు చేసిన 'అశోక యువజన సంఘం' మహా గణపతి విగ్రహాన్ని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మారావు గౌడ్ నిర్వహించే వినాయక ఉత్సవాలు విభిన్నంగా నిలిచి భక్తులను ఆకట్టుకుంటాయని దిల్ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విభిన్న ఉత్సవాలు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల సంస్కృతికి దర్పణంగా నిలుస్తాయని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. యువ నేత కిశోర్ కుమార్ తదితరులతో పాటు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా 'ముగ్గురు కోతులు' చిత్రం నుంచి 'కోకో కొకొరొకో' పాట విడుదల





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్, 19.

జీఎస్ఆర్ క్రియేషన్స్ సమర్పణలో, స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్ సహ సమర్పణలో శోభారాణి గరిమెల్ల నిర్మాణంలో కార్తీక్ గరిమెల్ల తెరకెక్కించిన చిత్రం 'ముగ్గురు కోతులు'. ఈ మూవీలో తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్ ముఖ్య పాత్రలను పోషించగా.. వర్షిక పాశం హీరోయిన్‌గా నటించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా మాస్ ఆడియెన్స్‌కి నచ్చే మంచి ఐటం నంబర్‌ను విడుదల చేశారు. నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ 'ముగ్గురు కోతులు' చిత్రం నుంచి 'కో కో కొకొరొకో' అంటూ సాగే స్పెషల్ ఐటం సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన 'ముగ్గురు కోతులు' చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ తెలియజేశారు. సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

'కోకో కొకొరొకో' అంటూ సాగే ఈ పాటకు జగదీష్ అందించిన సాహిత్యం ఎంతో క్యాచీగా ఉంది. సుహాస్ ఇచ్చిన బాణీ అయితే శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. లాస్య ప్రియ ఆలపించిన పాట కుర్రకారుకి ఇన్ స్టంట్‌గా ఎక్కేసేలా ఉంది. ఈ సాంగ్‌లో ముగ్గురు హీరోలు, వారితో పాటు స్టెప్పులు వేసిన నటీమణి, ఆమె అందాలు హైలెట్ కానున్నాయి. వినోద్, రఘు, సాయి కంపోజ్ చేసిన ఈ పాట థియేటర్లో బ్లాస్ట్ కానుంది.

ఎస్. సుహాస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాకు రాజ్ నోముల కెమెరామెన్‌గా, జమీర్ షేక్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేస్తున్న ప్రతీ పాట శ్రోతల్ని ఆకట్టుకుంటోంది. మున్ముందు మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో ప్రేక్షకులను అలరించేందుకు చిత్ర బృందం రెడీగా ఉంది.

నటీనటులు: తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్, వర్షిక పాశం తదితరులు

సాంకేతిక బృందం: సమర్పణ : జీఎస్ఆర్ క్రియేషన్స్సహ సమర్పణ : స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్నిర్మాత : శోభారాణి గరిమెల్ల దర్శకుడు : కార్తీక్ గరిమెల్లకెమెరా : రాజ్ నోములసంగీతం : ఎస్. సుహాస్ఎడిటింగ్ : జమీర్ షేక్పీఆర్వో : సాయి సతీష్

## ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులను మోసం చేసిన బీఆర్ఎస్: హెచ్ఆర్ మోహన్..

**దళితులకు రాజకీయ, సామాజిక గౌరవం కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19 :

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీఆర్ఎస్ మోసం చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి హెచ్ఆర్ మోహన్ ఆరోపించారు. నాచారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో డిప్యూటీ సీఎం, మంత్రి పదవుల విషయంలో రాజయ్య, కడియం శ్రీహరి తదితర దళిత నేతలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు రాజకీయంగా ప్రాధాన్యత లభిస్తోందని హెచ్ఆర్ మోహన్ అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు కీలక బాధ్యతలు అప్పగించడం సామాజిక గౌరవానికి నిదర్శనమన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసినట్లు వచ్చిన వ్యాఖ్యలు వివాదానికి దారితీసిన నేపథ్యంలో, రాజ్యాంగబద్ధమైన పదవులను గౌరవించాలని సూచించారు. ఈ వ్యవహారంపై తాతా మధు తాను స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడలేదని వివరణ ఇచ్చిన



విషయం కూడా వెలుగులోకి వచ్చింది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులు నిరసన చేపట్టిన అనంతరం పసుపు నీళ్లతో ప్రదేశాన్ని శుద్ధి చేశారంటూ వచ్చిన ఆరోపణలను హెచ్ఆర్ మోహన్ ప్రస్తావించారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎర్రవల్లిలో ప్రభుత్వ భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. దళితులకు రాజకీయ పదవులతో పాటు ఐఏఎస్, ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దళితులకు ఆత్మగౌరవమే ముఖ్యమని, తమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటుందని హెచ్ఆర్ మోహన్ పేర్కొన్నారు. దళితుల సమస్యలు, హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఓల్డ్ ఆల్వాల్ నుంచి ఇంగ్లాండ్ క్రికెట్‌లో నంబర్ వన్ వరకు! 34 వికెట్లతో సూర్య పూడిపెద్ది ఘనత

ట్రై నెట్ న్యూస్19 సెప్టెంబర్ 2026

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19 : ఓల్డ్ ఆల్వాల్‌కు చెందిన శ్రీ సూర్య పూడిపెద్ది తన అద్భుతమైన బౌలింగ్ ప్రతిభతో ఇంగ్లాండ్ క్రికెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రతిష్ఠాత్మక నార్త్ స్టాఫోర్డ్‌షైర్ -- సౌత్ చెషైర్ ప్రీమియర్ లీగ్లో ఈ సీజన్‌లో 34 వికెట్లతో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం విశేష ఘనతగా నిలిచింది.సూర్య పూడిపెద్ది, డాక్టర్ పి.వి.ఎల్. ప్రియాంక గారి భర్త, పేరి కుటుంబానికి అల్లుడిగా ఉండటంతో పాటు, శ్రీ అయ్యాగారి వాసు గారి మేనల్లుడు కూడా. కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తూ, తన క్రీడా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడం కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. 34 వికెట్లతో అగ్రస్థానం

ఈ సీజన్‌లో సూర్య మొత్తం 120 ఓవర్లు బౌలింగ్ చేసి 22 మెయిడిన్ ఓవర్లు వేశారు. మొత్తం 34 వికెట్లు పడగొట్టి బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

ఆయన అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 6 వికెట్లు 38 పరుగులు. అంతేకాకుండా ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు సాధించే ఘనతను రెండుసార్లు నమోదు చేశారు. సూర్య బౌలింగ్‌లో ఓవర్‌కు సగటున 3.67 పరుగులు మాత్రమే ఇచ్చారు. బౌలింగ్ సగటు 12.94గా నమోదైంది. ముఖ్యంగా రెండో స్థానంలో ఉన్న బౌలర్ కంటే 8 వికెట్లు ఎక్కువగా సాధించడం ఆయన అద్భుతమైన ప్రదర్శనకు నిదర్శనంగా నిలిచింది.

క్రికెట్‌లో ఒక బౌలర్ విజయాన్ని కేవలం వికెట్ల సంఖ్యతో మాత్రమే కొలవలేం. నిరంతర ప్రదర్శన, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఓర్పు, పట్టుదల, సరైన ప్రదేశంలో బంతిని సంధించే సామర్థ్యం, జట్టు కోసం ఆడే తత్వం వంటి అనేక అంశాలు



ఒక ఆటగాడి విజయానికి కారణమవుతాయి. సూర్య ప్రదర్శనలో ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఘనమైన క్రికెట్ చరిత్రలో సూర్యకు గుర్తింపు

స్టాఫోర్డ్‌షైర్ క్రికెట్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అనేకమంది ప్రతిభావంతులైన క్రికెటర్లు ఈ ప్రాంత క్రికెట్‌తో అనుబంధం కలిగి ఉన్నారు. భారత క్రికెట్ దిగ్గజం దిలీప్ వెంగ్‌సర్కార్తో పాటు ఇంగ్లాండ్‌కు చెందిన పలువురు ప్రముఖ క్రికెటర్లు, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు ఈ క్రికెట్ సంప్రదాయంలో భాగమయ్యారు.

అలాంటి చారిత్రక క్రికెట్ వాతావరణంలో మన సూర్య నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం ప్రత్యేకమైన గర్వకారణం.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి తన క్రికెట్ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో అగ్రస్థానానికి చేరుకోవడం సూర్య ప్రతిభకు నిదర్శనం. ప్రతిభకు భౌగోళిక సరిహద్దులు ఉండవని ఆయన విజయ ప్రయాణం మరోసారి నిరూపిస్తోంది.

కృషి, పట్టుదలే విజయానికి పునాది

సూర్య సాధించిన ఈ విజయం ఒక్కరోజులో వచ్చినది కాదు. దీని వెనుక ఎన్నో గంటల సాధన, నిరంతర శ్రమ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆటపై ప్రేమ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తన సామర్థ్యంపై నమ్మకం ఉన్నాయి.

ఒక క్రీడాకారుడు తన ప్రతిభను విదేశీ క్రికెట్ వాతావరణంలో నిరూపించుకోవడం అంత సులభమైన విషయం కాదు. కొత్త వాతావరణం, భిన్నమైన క్రికెట్ పరిస్థితులు, గట్టి పోటీని ఎదుర్కొంటూ తన బౌలింగ్‌తో అగ్రస్థానాన్ని సాధించడం సూర్యకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చింది.

కుటుంబానికి గర్వకారణం

సూర్య సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం స్థానికంగా కూడా గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నారు.

"సూర్యా... ఇది నీ ప్రయాణానికి ముగింపు కాదు; మరిన్ని విజయాలకు ఇది ఒక అందమైన ప్రారంభం. నీ ప్రతిభ మరింత ఉన్నత స్థాయికి చేరి, భవిష్యత్తులో మరెన్నో వికెట్లు, మరెన్నో రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి ప్రారంభమైన ఈ విజయ ప్రయాణం ఇంగ్లాండ్‌లో నంబర్ వన్ బౌలర్ స్థాయికి చేరడం నిజంగా స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తన కుటుంబానికి, ఓల్డ్ ఆల్వాల్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

హృదయపూర్వక అభినందనలు సూర్య

నీ బౌలింగ్ విజయ పరంపర కొనసాగాలి... మరిన్ని ఘనతలు సాధించాలి... మనందరికీ మరింత గర్వకారణంగా నిలవాలి!

## యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ ఏవియేషన్ శిక్షణకు టీజీఎస్ఏఏతో సాంకేతిక విద్యాశాఖ కీలక ఒప్పందం.

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19::

రాష్ట్రంలోని యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్ పోర్ట్ లోని తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ (౧+టూూూ)తో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు సమక్షంలో శనివారం కీలక ఒప్పందం జరిగింది. కాలేజియేట్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఎంఈ శిక్షణకు పరిశ్రమ ఆధారిత అనుభవం: ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ రామంతాపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీచీ+ూ)లో నిర్వహించే మూడేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్(ూవీజు) ట్రైనింగ్ డిప్లొమా ప్రోగ్రామ్ కు మరింత ప్రాక్టికల్, పరిశ్రమ ఆధారిత శిక్షణ అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు సైద్ధాంతిక విద్యతో పాటు ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, విమానాల పరిచయం, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై శిక్షణ, చివరి ఏడాదిలో పరిశ్రమ ఆధారిత ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కల్పించనున్నారు.

2,100 గంటల ప్రాక్టికల్ శిక్షణ: మొదటి రెండు సంవత్సరాల్లో జెఎన్జీపీ /టీజీసా ఆధ్వర్యంలో



థియరీ, ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యామిలియరైజేషన్, సిస్టమ్స్ ట్రైనింగ్ అందిస్తారు. చివరి ఏడాదిలో టీజీసాలో ఒక సంవత్సరం పాటు 2,100 గంటల ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్/ఇండస్ట్రియల్ ట్రైనింగ్ అందించడం ఈ వీశీఖలోని ప్రధాన ప్రత్యేకత.


విమానయాన పరిశ్రమతో ప్రత్యక్ష అనుసంధానం: టీజీసా అనుభవజ్ఞులైన శిక్షకులను అందించడంతో పాటు, ప్రాక్టికల్ ల్యాబొరేటరీ సౌకర్యాలు, ప్రత్యేక విమానాల యాక్సెస్, విమాన నిర్వహణపై ప్రాక్టికల్ ఎక్స్ పోజర్, మెయింటెనెన్స్ ఏరియాలో పని అనుభవాన్ని అందించనుంది. దీంతో విద్యార్థులకు ఎయిర్‌లైన్స్, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లు, వీ=ాలు, ఏరోనాటికల్ తయారీ, ఏరోస్పేస్ రంగాలపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమ అనుభవం పొందే అవకాశం ఏర్పడుతుంది.

ఏవియేషన్ సేఫ్టీకి ప్రాధాన్యత: విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు తప్పనిసరి సేఫ్టీ అండ్ సెక్యూరిటీ బ్రీఫింగ్స్ నిర్వహించడంతో పాటుఏఏఐ , బీసీఏఎస్ సంబంధిత నిబంధనలను పాటించేలా శిక్షణ అందించనున్నారు. నైపుణ్యంతో కూడిన యువతకు బలమైన పునాది: ఈ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థను విమానయాన పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుంది. విద్యార్థులు తరగతి గది పరిజ్ఞానంతో పాటు వాస్తవ విమాన నిర్వహణ వాతావరణంలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందే అవకాశం ఉంటుంది. నిర్దేశిత శిక్షణ గంటలను పూర్తి చేసి, 90 శాతం హాజరు, అవసరమైన పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ జారీ చేయనున్నారు.


ఐదేళ్ల పాటు అమల్లో ఎంఓయూ

మౌఈ అవగాహన ఒప్పందం సంతకం చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో ఒప్పందాన్ని పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. తెలంగాణ యువతకు విమానయాన రంగంలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ అనుభవాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ భాగస్వామ్యం రాష్ట్రంలో సాంకేతిక విద్య--పరిశ్రమ అనుసంధానానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.


## మణికుమార్ క్రికెట్ క్లబ్ ఘన విజయం ప్రతీక్, వేదాస్ అద్భుత బౌలింగ్.. హర్షవర్ధన్, తరుణ్ అజేయ అర్ధశతకాలు



Tarun 68* (57) 7X4µs, 1X6



Harsha Vardhan 82*(81) 10X4µs, 1X6



Vedhas Vuradi 34 (50b, 3X4µs)(9-0-34-3



Prateik Rajaneni (9-0-52-5

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19

: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్‌డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో మణికుమార్ క్రికెట్ క్లబ్ అద్భుత ప్రదర్శనతో సేక్రెడ్ హార్ట్ క్రికెట్ క్లబ్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రీన్ వ్యూ క్రికెట్ గ్రౌండ్-2లో జరిగిన ఈ మ్యాచ్‌లో మణికుమార్ సీసీ బౌలర్లు ప్రతీక్ రాజనేని, వేదాస్ వురాడి అద్భుతంగా రాణించగా, బ్యాటింగ్‌లో డి. హర్షవర్ధన్, కెప్టెన్ నగరం తరుణ్ రెడ్డి మెరిశారు.

టాస్ గెలిచిన మణికుమార్ క్రికెట్ క్లబ్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సేక్రెడ్ హార్ట్ సీసీ 42.5 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌట్ అయింది. మణికుమార్ సీసీ బౌలర్లలో ప్రతీక్ రాజనేని 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. వేదాస్ వురాడి 9 ఓవర్లలో 32 పరుగులిచ్చి 3 వికెట్లు సాధించాడు.

224 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మణికుమార్ సీసీ కేవలం 36.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 225 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. డి. హర్షవర్ధన్ 81 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 82 పరుగులు చేసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ నగరం తరుణ్ రెడ్డి 57 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 68 పరుగులు చేశాడు. ఓపెనర్ వేదాస్ వురాడి 54 బంతుల్లో 3 ఫోర్లతో 43 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

మణికుమార్ క్రికెట్ క్లబ్ ఆటగాళ్లు సమష్టిగా ప్రదర్శించిన జట్టు స్ఫూర్తిని క్లబ్ అధ్యక్షురాలు లక్ష్మీ ప్రియదర్శిని ప్రాతురి, కార్యదర్శి కృష్ణ చతుర్వేదుల అభినందించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు సంయుక్త కార్యదర్శి రవి తేజ్ చతుర్వేదుల జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



ఆదివారం ,సెప్టెంబర్,20, 2026
www.trinetnews.com

## నాచారంలో ఆకట్టుకుంటున్న పర్యావరణహిత గణనాథుడు..

## ఇస్తారాకు కప్పులతో 15 అడుగుల వినాయకుడు..

**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19 :**



వినాయక చవితి సందర్భంగా నాచారం పరిధిలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాబానగర్‌లోని సూర్య శుభకర విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తైన పర్యావరణహిత వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేసి ప్రతిష్ఠించారు. సుమారు వెయ్యి ఇస్తారాకు కప్పులతో రూపొందించిన ఈ విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా కళాకారుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా తామే స్వయంగా పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పేపర్ స్ట్రాలు, రూబిక్స్ క్యూబ్స్, చెక్క స్టిక్స్, మట్టి ప్రమిదలు, పేపర్ టీ కప్పులు, బిస్కెట్ కోన్స్, దారం, న్యూస్ పేపర్లతో వినూత్న విగ్రహాలను రూపొందించినట్లు చెప్పారు. చంద్రయాన్ స్ఫూర్తితోనూ ప్రత్యేక థీమ్‌తో విగ్రహాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల అనంతరం పర్యావరణహిత పద్ధతిలో వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మల్లాపూర్ లో వైభవంగా వినాయక చవితి వేడుకలు..





**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 19:**

మల్లాపూర్ పరిధిలోని ఏకదంతా వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో, అధ్యక్షుడు అచ్చగొని దినేష్ గౌడ్ నేతృత్వంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొలి రోజు నుంచే స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, సహస్రనామార్చనలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు గణనాథుడిని దర్శించుకుంటున్నారు. వేడుకల్లో భాగంగా మండప ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి మల్లాపూర్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అచ్చగొని దినేష్ గౌడ్ మాట్లాడుతూ, లంబోదరుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులందరూ కలసికట్టుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. మండప ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక గీతాలతో మారుమోగుతోంది. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భరత్, సందీప్, చరణ్, పృథ్వీ, నీలేష్, సునీల్, ఆశిష్, అంచల్, వెంకటేష్, లక్కీతో పాటు పలువురు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## మట్టి గణపయ్యను దర్శించుకున్న పోలా సైదులు గుప్తా



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపయ్యను అనుముల మండల ఆర్యవైశ్య అధ్యక్షులు పోలా సైదులు గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులను ఆయన అభినందించారు.

కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.







## ఉన్నతమైన విద్యతోనే అభివృద్ధి సాధ్యం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య











**రవీంద్ర భారతి, హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ 19 :**

ఉన్నతమైన విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. శ్రీవాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ, శ్రీనటరాజ నృత్య సంగీత అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో "నాట్య గణపతికి నాట్య పుష్పాంజలి" పేరిట వివిధ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి పేద మధ్య తరగతి విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నం చేశామని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం నాట్య గురువులకు నృత్య చూడామణి అవార్డులను అందజేశారు. సభకు ముందు వినాయకునికి నృత్య కళాకారులు నాట్య రూపంలో పుష్పాంజలి సమర్పించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బి. నాగేంద్ర యాదవ్ , ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్
దివ్య లక్ష్మి , కళాభిమానులు, నృత్యాభిమానులు పాల్గొన్నారు.

## అక్కినేని నాగేశ్వర రావు 102 వ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన పన్నెండు మంది అక్కినేని అభిమానుల కు ఆత్మీయ సత్కారం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**








దేవదాసు కాళిదాసు మంచి మనసులు వంటి సినిమాల ద్వారా సందేశం ను క్రమ శిక్షణ తో కూడిన జీవితం ద్వారా సమాజానికి ఆదర్శం గా నిలిచిన అక్కినేని నాగేశ్వర రావు చరిత్ర లో నిలిచివుంటారు అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొని యాడారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రస మయి నిర్వహణలో విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వర రావు 102 వ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన పన్నెండు మంది అక్కినేని అభిమానుల కు ఆత్మీయ సత్కారం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ వారిని సత్కరించి మాట్లాడారు అక్కినేని యెన్ టి ఆర్ ఇరువురూ మహా నటులు అని వారికి తను అభిమానుడిని అని తెలిపారు ఇరువురూ సమయ పాలన వృతి పట్ల అంకిత భావం కల వారని చెప్తూ పురస్కారం అందుకున్న వారు వారి ప్రాంతాల్లో అక్కినేని నీ ఆదర్శం గా తీసుకుని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి అని కోరారు కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ అక్కినేని అభిమానులు వేరు వేరు ప్రాంతాలనుంచి రప్పించి వారినిదసత్కరించటం ముదావహం అన్నారు అక్కినేని నీ ఎన్ టి ఆర్ ను ఒకే వేదిక పై పిలిచిన సంస్థ రసమయి మాత్రమే అని కొని యాడారు ఆదాయపు పన్నులు శాఖ పూర్వ .ముఖ్య సంచాలకుడు నరసింహప్ప అధ్యక్షత వహించిన వేదిక పై స్వాగతం పలికిన సంస్థ డాక్టర్ రాము మాట్లాడుతూ గతం లో అక్కినేని సూచించిన వారికి స్వర్ణ కంకణాలు ప్రముఖులకిబహుకరించాం అని గత ఏడాది నుంచి ఆయన అభిమానులను సత్కరిస్తున్నాము అని తెలిపారు ప్రముఖ కవి వి డి రాజ గోపాల్ తదితరులు పాల్గొనగా ఆశా లత వ్యాఖ్యానం సముచితం గా ఉంది తొలుత లలితా సింధూరి శిష్య బృందం డాక్టర్ రాము రచించిన మన అక్కినేని గీతాలు పై కూచిపూడి నాట్య శైలిలో నర్తించారూ

## ఓయూసీఏ దాసు పాల్గొన్న కార్యక్రమం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 19:**



ఓయూసీఏ దాసు పాల్గొన్న కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని పలువురు సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఓయూసీఏ దాసు మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం ముఖ్యమని తెలిపారు. యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ కార్యదర్శి బోదాస్ నరసింహతో పాటు గిరి, సుదర్శన్, వెంకటేష్, గోవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు పరస్పరం అభినందనలు తెలుపుకొని, భవిష్యత్తులో కూడా ప్రజా ప్రయోజన కార్యక్రమాలను సమన్వయంతో కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలతో సందడి నెలకొంది. పలువురు స్థానికులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136